చంద్రగ్రహణం.. సహజ ఖగోళ సంఘటన

- చంద్ర గ్రహణం ఎవరికి హాని చేయదు
- శాస్త్రీయ అవగాహన కలిగి ఉండాలి
- యువత టెలిస్కోప్ ద్వారా సంపూర్ణ చంద్ర గ్రహణాన్ని వీక్షించ వచ్చు.
- శాస్త్రీయ ఖగోళ పక్రియ చైతన్యం కల్పించాలి
- జనవిజ్ఞాన వేదిక వెల్లడి

విశాలాంధ్ర-పులివెందుల: ఆకాశంలో సంభవించే ప్రకృతి వైజ్ఞానిక అద్భుతాలలో చంద్రగ్రహణం ఒకటని. చంద్రుడు, భూమి, సూర్యుడు ఒకే సూటి గమనంలో వచ్చినప్పుడు భూమి తన నీడను చంద్రునిపై వేస్తుంది. ఈ సమయంలో చంద్రుడు భాగం లేదా మొత్తం కనిపించకుండా పోతాడు. దీన్నే చంద్రగ్రహణం అంటారు. ఇది పూర్తిగా సహజమైన ఖగోళ సంఘటన మాత్రమే అని జన విజ్ఞాన వేదిక జాతీయ సమాచార కార్యదర్శి పి.సనావుల్లా పేర్కొన్నారు.

4లో



విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

సోమవారం, 8 సెప్టెంబర్ 2025 | 8 పేజీలు



ప్రభుత్వ దవాఖానా.. ఓపీ రాసేవారెవరన్నా..

- ఆసుపత్రికి వచ్చిన రోగులపై నర్సు చిందులు

విశాలాంధ్ర-సిద్దవటం: సిద్దవటం ప్రభుత్వ దవఖానాలో ఆదివారం ఓపీ రాసేందుకు కూడా దిక్కులే కుండా పోయింది. పై పెచ్చుగా ఆసుపత్రికి వచ్చిన రోగులపై డ్యూటీ నర్సు చిందులు వేయడం తో మహిళా డాక్టర్‌కు రోగులు ఫిర్యాదు చేశారు. ఇటీవల వాతావరణంలో చోటు చేసుకున్న మార్పుల వల్ల వైరల్ జ్వరాలు ఊపందుకున్నాయి. కుటుంబంలో ఒకరిద్దరికి

2లో

సమానత్వం కోసం నిరంతర పోరాటం

విశాలాంధ్ర-రాయచోటి రూరల్: రాయచోటి స్థానిక సిపిఐ జిల్లా పార్టీ కార్యాలయంలో మహిళా సంఘం అధ్యక్షురాలు సరోజమ్మ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి మ్రరి సుమిత్ర పాల్గొన్నారు సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేటి దేశంలో అత్యాచారాలు గంటకు ఒక వరకట్నం హత్య ఇంకా 80 శాతం మంది మహిళలు భర్త చేతుల్లో హింస గురవు తున్నారు.

2లో

- కనిపించని రోళ్లు, రోకళ్ళు
- వినిపించని దంపుడు చప్పుళ్ళు
- మూలపడిన ఇసురురాళ్లు

యాంత్రికం ఆగమనం..

శ్రమ శక్తి మటుమాయం...

విశాలాంధ్ర-పులివెందుల: రోళ్లు రోకళ్ళు కనిపించలేదు.. విసురాళ్లు మూలనపడ్డాయి.. దంపుళ్ల చప్పుళ్ళు వినిపించను లేదు. యాంత్రిక యుగం రాకతో శ్రమశక్తి కూడా మటుమాయమైంది.

మనిషి జీవన విధానం కాలక్రమేణా అనేక మార్పులకు లోనైంది. ఒకప్పుడు గ్రామీణ వాతావరణంలో శారీరక శ్రమే ప్రధాన మూలం. మహిళలు దంచడం, విసరడం, చెరగడం వంటి పనులు చేసేవారు. పురుషులు పొలాల్లో దున్నడం, నాటడం, కోతలు కోయడం వంటి పనుల్లో నిత్యం శ్రమించేవారు. ఈ శ్రమ వల్ల శరీరంలోని ప్రతి భాగం వ్యాయామం పొందేది. ఆరోగ్యం దృఢంగా ఉండేది. అలాగే ఆ కాలంలో ఆహారం పూర్తిగా సేంద్రియమైనది. ఎరువులుగా పశువుల పేడ, ఆకులు వాడేవారు. చిరుధాన్యాలు, జొన్న, సజ్జ, రాగి, కొర్రలు వంటివి వారి ఆహారంలో ప్రధాన భాగంగా ఉండేవి. ఇవి రోగనిరోధక శక్తిని పెంచి, శరీరాన్ని బలపరచేవి. తక్కువ నూనె, తక్కువ మసాలా పదార్థాలతో చేసిన ఆహారం శరీరానికి మేలు చేసేది. ఈ విధంగా జీవన విధానం ప్రకృతి సమతుల్యతకు దగ్గరగా ఉండేది. కానీ యాంత్రిక యుగం ప్రారంభమైన తర్వాత పరిస్థితి పూర్తిగా మారిపోయింది. యంత్రాల సౌకర్యం మనిషి జీవితంలోకి రావడంతో శారీరక శ్రమ తగ్గిపోయింది. కష్టపడి చేసే పనుల బదులు బటన్ నొక్కితే పూర్తయ్యే సౌకర్యాలు అలవాటయ్యాయి. వాహనాల ఆధిపత్యం పెరగడంతో నడక తగ్గిపోయింది. తక్కువ కష్టంతో ఎక్కువ ఫలితం పొందాలనే తాపత్రయం శారీరక కదలికలను దూరం చేసింది.

..మిగతా 2లో

మదనపల్లె మెడికల్ కాలేజీను ప్రభుత్వమే నడపాలి

- ప్రజాధనంతో నిర్మించిన మెడికల్ కళాశాలలను కార్పోరేట్ లకు తాకట్టు పెట్టడం ఏంటి..?
- వైద్యం వ్యాపారమైతే ప్రజల ప్రాణాలకు ధర కట్టడమే
- ప్రవైటీకరణకు వ్యతిరేకంగా 15న మహా ధర్నా
- రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తల పిలుపు

విశాలాంధ్ర-మదనపల్లె: మదనపల్లె మెడికల్ కాలేజ్ ను ప్రభుత్వమే నిర్వహించాలని, ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు పిలుపునిచ్చారు. పట్టణంలోనొ స్థానిక ప్రెస్ క్లబ్ నందు ఆదివారం మదనపల్లె అభివృద్ధి వేదిక, భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి

..మిగతా 2లో

చీనీ రైతులకు భరోసా ఏదీ..?

- గిట్టుబాటు ధర లేదు
- వ్యాపారులు ముందుకు రారు
- ప్రభుత్వమే ఆదుకోవాలి
- డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి డిమాండ్

..మిగతా 2లో

సుదీర్ఘ కృషి ఫలితమే కృష్ణా జలాలు

- ప్రతి ఎకరంలో పచ్చదనం కనిపించాలి
- రైతులు ఆనందంగా ఉండాలి
- ఎర్రబల్లె చెరువుకు నీరందించాలన్నది బిటెక్ రవి చిరకాల వాంఛ
- చంద్రబాబు సహకారంతో నెరవేరిన ఆకాంక్ష
- తుంగభద్ర ప్రాజెక్ట్ హైలెవెల్ కెనాల్ చైర్మన్ జోగిరెడ్డి

విశాలాంధ్ర-పులివెందుల: సుదీర్ఘ కృషి ఫలితమే కృష్ణా జలాలు.. ప్రతి ఎకరంలో పచ్చదనం కనిపించాలి.. రైతులు కూడా ఆనందంగా ఉండాలి.. ఎర్రబల్లె చెరువుకు నీరందించాలన్నది బిటెక్ రవి వాంఛ.. ముఖ్యమంత్రి చంద్రబాబు సహకారంతో బిటెక్ రవి ఆకాంక్ష అని తుంగభద్ర ప్రాజెక్టు హైలెవల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి

4లో

క్లుప్తంగా

అమర్‌నాథ్‌కు సన్మానం

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టనున్న అమర్‌నాథ్‌కు సన్మానం లభించింది. ఇటీవల టిడిపి అధిష్టానం ఆయనకు మార్కెట్ చైర్మన్‌గా నియమించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఆదివారం పట్టణంలోని ఆయన స్వగృహంలో బిజెపి నాయకులు కేతిరెడ్డి తిరుపాల్‌రెడ్డి, శ్రీరాములు, వాజ్‌పాయి, అనిల్, తరుణ్, ఉపేంద్రరెడ్డి, నవీన్, రామకృష్ణలు సత్కరించారు. అమర్‌నాథ్ భవిష్యత్‌లో మరిన్ని పదవులు చేపట్టాలని వారు ఆకాంక్షించారు.

వెంకటరామిరెడ్డికి ఘన సత్కారం

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల పట్టణ పరిధిలోని బ్రాహ్మణపల్లె గ్రామానికి చెందిన టిడిపి పట్టణ మాజీ అధ్యక్షులు మద్దూరు వెంకటరామిరెడ్డికి ఘన సత్కారం లభించింది. వెంకటరామిరెడ్డి సామాజిక సేవలను గర్తించిన ప్రజా సంకల్ప వేదిక ఆధ్వర్యంలో ఆదివారం ఏపీ హైకోర్టు న్యాయవాది రంగసాయిరెడ్డి చేతుల మీదుగా కడప నగరంలో సన్మానం జరిగింది. వెంకటరామిరెడ్డికి రాష్ట్రస్థాయిలో సేవారత్న అవార్డు రావడం పట్ల టిడిపి శ్రేణులు, సహచర మిత్రులు, బంధువులు హర్షం వ్యక్తంచేశారు. ఆయన మరిన్ని సేవారత్న అవార్డులు అందుకోవాలని వారు ఆకాంక్షించారు.

అక్రమ మద్యం విక్రయిస్తున్న వ్యక్తి అరెస్టు

విశాలాంధ్ర-సిద్దవటం: మండలంలోని ఎస్.రాజంపేట గ్రామ సమీపంలో శనివారం రాత్రివంతాటి పల్లె గ్రామానికి చెందిన వెంకటసుబ్బయ్య అనే వ్యక్తి అక్రమ మద్యం విక్రయిస్తున్నట్లు సమాచారం రావడంతో దాడులు నిర్వహించి అతని వద్ద 65 మద్యం బాటిల్స్ స్వాధీనం చేసుకొని ఆదివారం కేసు నమోదు చేశామని పట్టుబడ్డ మద్యం విలువ 10వేలు అవుతుందని మండల ఎస్సై మహమ్మద్ రఫీ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీసులు పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధి పేదలకు పెన్నిధి

- ఎమ్మెల్సీ సతీమణి ఉమాదేవి

విశాలాంధ్ర-పులివెందుల: ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు పెన్నిధి అని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి సతీమణి ఉమాదేవి పేర్కొన్నారు. పట్టణంలోని రామగోపాల్‌రెడ్డి స్వగృహంలో ఆదివారం సీఎం సహాయ నిధి చెక్కులను, ఎల్‌వోసీలను అమె లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఎంతో మంది పేదల ప్రాణాలను కాపాడుతున్నారన్నారు. కూటమి ప్రభుత్వ పాలనలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతోందని తెలిపారు.

యాంత్రికం ఆగమనం.. శ్రమశక్తి మటుమాయం...

మొదటి పేజీ తరువాయి

ఆహారపు అలవాట్లు కూడా గణనీయంగా మారిపోయాయి. సేంద్రియ పద్ధతులను వదిలి రసాయన ఎరువులు, పురుగు మందులతో పండించిన పంటలు విస్తరించాయి. రెడీమేడ్ ఆహారం, ఫాస్ట్‌ఫుడ్, ప్యాకేజ్డ్ ఫుడ్ వంటివి మన డైనింగ్ టేబుళ్లను ఆక్రమించాయి. వీటిలో రసాయనాలు, కృత్రిమ పదార్థాలు అధికంగా ఉండడం వల్ల అనేక రకాల వ్యాధులు పుట్టుకొస్తున్నాయి. ఇక కాలుష్యం మరో పెద్ద సమస్యగా మారింది. వాహనాల పొగ, పరిశ్రమల వ్యర్థాలు, మలిన జలాలు మన వాతావరణాన్ని కలుషితం చేస్తున్నాయి. స్వచ్ఛమైన గాలి, పరిశుభ్రమైన నీరు అరుదైపోయాయి. ఈ పరిస్థితుల్లో సగటు మనిషి ఆరోగ్యం ఉక్కిరిబిక్కిరి అవుతోంది. ఇంతలో వ్యాధుల పెరుగుదల గణనీయంగా కనిపిస్తోంది. ఒకప్పుడు వృద్ధాప్యంలో వచ్చే డయాబెటీస్, రక్తపోటు, గుండె సంబంధిత వ్యాధులు నేడు యువతలోనూ ఎక్కువవుతున్నాయి. ఊబకాయం, మానసిక ఆందోళనలు, నిద్రలేమి వంటి సమస్యలు కూడా ఆధునిక జీవన విధానం బహుమతులుగా మారాయి. ప్రస్తుతం కొంతమంది మళ్లీ పాత అలవాట్ల వైపు మళ్ళుతున్నారు. సేంద్రీయ పద్ధతుల్లో పండించిన ఆహార పదార్థాలను వాడుతున్నారు. చిరుధాన్యాల ప్రాధాన్యం మళ్లీ గుర్తిస్తున్నారు. యోగా, ధ్యానం, వ్యాయామం వంటి వాటి ద్వారా శరీరానికి కదలికను అందిస్తున్నారు. ఈ మార్పులు ఆశాజనకమైనవే.

యాంత్రిక యుగం అందిస్తున్న సౌకర్యాలు జీవన ప్రమాణాలను పెంచినా, ఆరోగ్యాన్ని దెబ్బతీస్తున్నాయి. కాబట్టి పూర్వీకుల ఆచారాలను, సేంద్రియ ఆహారాన్ని, శారీరక శ్రమను మళ్లీ జీవితంలో భాగం చేసుకోవడం ద్వారానే ఆరోగ్యకరమైన భవిష్యత్తు నిర్మించుకోవచ్చు. ప్రకృతికి దగ్గరగా ఉంటేనే మనిషి నిజమైన ఆనందాన్ని అనుభవించగలడు.

సమానత్వం కోసం నిరంతర పోరాటం

మొదటి పేజీ తరువాయి

రోజుకు 34 మంది ఏదో ఒక పేరుతో హత్యకు గురవుతున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు నేరం ఋజువై శిక్ష పడుతున్నది 23.5% మాత్రమే అంతర్జాతీయ లింగ సమానత్వ సూచిక ప్రకారం భారతదేశంలో 108 /193 ఉందన్నారు ఇప్పుడున్న పరిస్థితి ప్రకారం అలాగే కొనసాగితే భారతదేశంలో సమానత్వం సాధించడానికి 2058 సంవత్సరాలు పట్టవచ్చునని నిపుణులు అంచనా వేస్తున్నారు, ఇలాంటి తరుణంలో మహిళలు వారి హక్కుల కోసం రక్షణ కోసం నిరంతరం పోరాటాలకు సిద్ధం కావాలని ఇచ్చారు ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఐ జిల్లా కార్యదర్శి పి మహేష్ మాట్లాడుతూ పాలక ప్రభుత్వాలు మాత్రం అధికారం లేనప్పుడు, మద్యపానాన్ని పూర్తిగా నిషేధిస్తామని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక మద్యాన్ని విచ్చలవిడిగా విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు, ప్రజల ప్రాణాలు ఏమైపోయినా పర్వాలేదు ప్రభుత్వానికి మాత్రం ఆదాయమే ధ్యేయంగా పనిచేస్తూ, ప్రజల జీవితాన్ని నాశనం చేస్తున్న ఈ మద్యపానాన్ని పూర్తిగా నిషేధించి మహిళలకు రక్షణ కల్పించే అంతవరకు పోరాటాలు కొనసాగించాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఐ రాయచోటి నియోజకవర్గ కార్యదర్శి సిద్దిగాళ్ల శ్రీనివాసులు, ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య నియోజవర్గ నాయకురాలు లక్ష్మీదేవి, రత్నమ్మ ,ప్రమీల, పద్మ ,అంజనమ్మ తదితరులు పాల్గొన్నారు.

చీనీ రైతులకు భరోసా ఏదీ..?

విశాలాంధ్ర-వేంపల్లి: చీని రైతులు గిట్టుబాటు ధర లేక, కొనేవారు లేక లబోదిబోమంటున్నారని ,ప్రభుత్వమే చీనీ రైతులను ఆదుకోవాలని రాజ్యసభ మాజీ సభ్యులు డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి డిమాండ్ చేశారు. వేంపల్లి మండలంలోని అయ్యవారిపల్లి గ్రామంలోని చీనీ తోటలను కాంగ్రెస్ నాయకులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ రైతు లేనిదే రాజ్యం లేదు ,రైతు ఏడ్చిన రాజ్యం ఎద్దు ఈడ్చని సేద్యం బాగుపడవన్నారు, వ్యవసాయము పండుగ కావాలి అన్నారు. కానీ దురదృష్టవశాత్తు చంద్రబాబు పాలనలో రాష్ట్రంలో రైతు ఏడుస్తున్నాడని, వ్యవసాయము దండుగ అనే పరిస్థితి వచ్చింది అని ఆవేదన వెలిబుచ్చారు. రైతుకు పంట పండించడం ఒక ఎత్తు అయితే దాన్ని అమ్ముకోవడం మరొక ఎత్తు అయిందన్నారు. చంద్రబాబు పాలనలో చీనీ, మామిడి, ఉల్లి, పొగాకు, మిరప, టమోటా ఇలా ఏ పంటకు గిట్టుబాటు ధర లభించడం లేదని, అసలు పంట కొనేటందుకే ఎవరూ ముందుకు రావడంలేదని వాపోయారు. పులివెందుల నియోజకవర్గంలో ప్రధాన పంట చీనీ పంట. ప్రస్తుతం చీని కాయలను కొనేటందుకు వ్యాపారులు ముందుకు రావడం లేదని. ఒకవేళ వచ్చినా టన్నుకు రూ5000 నుంచి 10000 చొప్పున కొంటున్నారన్నారు. ఈ ధర రైతుకు గిట్టుబాటు కావడం లేదు. టన్ను చీనీ కాయలను కనీసం 40వేల రూపాయల నుంచి 50వేల రూపాయలకు కొంటే గాని రైతుకు గిట్టుబాటు కాదన్నారు. కూలి కూడా రాదనే ఉద్దేశంతో చీనీ కాయలను అలాగే చెట్టుకు వదిలేస్తున్నారు. అవి మాగి మాగి కింద పడిపోతున్నాయని కొందరు రైతులు కన్న బిడ్డల్లా సాక్కున్న చీని చెట్లను నిలువునా నరికేస్తున్నారన్నారు. ప్రభుత్వమే రైతుల వద్ద నుండి టన్నుకు 50వేల రూపాయల చొప్పున చీనీ కాయలను కొనాలని తులసిరెడ్డి డిమాండ్ చేశారు. పులివెందుల నియోజకవర్గంలో శీతల గిడ్డంగిని ,ఫుడ్ ప్రాసెసింగ్ కర్మాగారాన్ని నెలకొల్పాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పులివెందుల అసెంబ్లీ నియోజకవర్గపు కాంగ్రెస్ పార్టీ సమన్వయ కర్త ధ్రువ కుమార్ రెడ్డి, వేంపల్లి మండల శాఖ అధ్యక్షులు రామకృష్ణ, చక్రాయపేట మండల శాఖ అధ్యక్షుడు రామాంజనేయ రెడ్డి,బద్రి, ఉత్తన్న, వేమయ్య, రమణ, ఫయాజ్, అడిక్,చీనీ రైతులు బోసి గారి సంజీవరెడ్డి, లక్ష్మిరెడ్డి, ఈశ్వర్ రెడ్డి, పవన్ కుమార్, గంగా మహేష్ తదితరులు పాల్గొన్నారు.

విందులో ప్రసాద్ బాబు

విశాలాంధ్ర-రామాపురం: మండలం కుమ్మ రపల్లె పంచాయతి సూరకవాండ్లపల్లె కు చెందిన స్టాంప్ రైటర్ దేరంగుల రెడ్డి ప్రసా ద్ ఆహ్వానం మేరకు వారు ఇచ్చిన విందు లో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి, టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు, రాయచోటి నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు శ్రీ సుగ వాసి ప్రసాద్ బాబు పాల్గొన్నారు ఈ కార్యక్ర మంలో టిడిపి మున్నూరు రామంజులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ దవాఖానా.. ఒపీ రాసేవారెవరన్నా..

మొదటి పేజీ తరువాయి

జ్వరాలు సోకి ఉన్నాయి. సిద్దవటం ప్రభుత్వ ఆసుపత్రిలో రోజుకు 250 ఓపి ఉందంటేనే జ్వరాలు ఏపాటికి ఉన్నాయో ఇట్టే అర్థం చేసుకోవచ్చు. ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల కనీస మర్యాద లేకుండా ఇవాళ ఆదివారం ఒక డాక్టర్ మాత్రమే ఉంటారని ఒపీ రాయం, బీపి చూడం, కట్టు కట్టము అంటూ నర్సు రోగుల పట్ల విచక్షణ కోల్పోయి మాట్లాడం పట్ల రోగులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు వేల కోట్లు వ్యచ్చించి కొట్లాది రూపాయలు ఉద్యోగులకు జీతాలు చెల్లిస్తుందని అలాంటిది రోగుల పట్ల నర్సు కనీస మర్యాద లేకుండా ప్రవర్తిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారులు స్పందించి సంబంధిత నర్సుపై చర్యలు తీసుకోవాలని రోగులు కోరుతున్నారు.

మదనపల్లె మెడికల్ కాలేజ్‌ను ప్రభుత్వమే నడపాలి

మొదటి పేజీ తరువాయి

ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు నరసింహ స్వాగతం పలుకగా, సిఐటియు జిల్లా కోశాధికారి, జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు హరినాథ్ శర్మ అధ్యక్షత వహించారు. జరిగింది. ఈ సందర్భంగా యూటిఎఫ్ నాయకులు పురం వెంకటరమణ, బహుజనసేన శ్రీచందు, కాంగ్రెస్ రెడ్డి సాహెబ్ లు మాట్లాడుతూ మదనపల్లె మెడికల్ కళాశాలను ప్రభుత్వ ఆధీనంలో నిర్వహించాలన్నారు. పిపిపి విధానం ద్వారా పేద, బడుగు బలహీన ప్రజానీకానికి వైద్యం అందని ద్రాక్షలా మారుతుందని, అంతే కాకుండా బలహీన వర్గ విద్యార్థులకు రిజర్వేషన్ల ద్వారా పొందే హక్కు కూడా కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. గతంలో ఇదే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రిని అపోలో వారికి కేటాయించడంతో పేద ప్రజలకు వైద్యం ఖరీదుగా మారిందన్నారు. అదే పద్ధతిలోనే ఈరోజు మదనపల్లి మెడికల్ కళాశాల కూడా పిపిపి విధానం ద్వారా నిర్మిస్తామని చెప్పడమంటే పేదలకు వైద్యం, పేద విద్యార్థులకు వైద్య చదువు దూరం చేయడమే తప్ప మరొకటి కాదన్నారు. రాష్ట్రంలో ప్రతి పార్లమెంట్ లో మెడికల్ కళాశాల ఉండాలన్న దృష్టితో గత ప్రభుత్వం కాలేజ్ లను తీసుకొస్తే, కూటమి ప్రభుత్వం మాత్రం ఆ మెడికల్ కళాశాలను పిపిపి విధానం ద్వారా ప్రైవేట్ వారికి అప్పజెప్పాలనుకోవడం దుర్మార్గమన్నారు. పులివెందుల తదితర కళాశాలలకు ఎంసిఐ అనుమతులు ఇస్తే కూటమి ప్రభుత్వం వాటిని తోసిపుచ్చడం, మెడికల్ కళాశాలలను ప్రైవేటు పరం చేయాలనుకోవడం వెనుక వాణిజ్య లాభం, కమీషన్ల కోసం తప్ప ప్రజలపై బాధ్యత అనే భావన లేదని దుయ్యబట్టారు. ఒక్కో మెడికల్ కళాశాల నుంచి రూ. 500 కోట్ల నుంచి రూ. 1,000 కోట్ల వరకు కమీషన్లు తీసుకునే ప్రక్రియలో భాగంగానే కూటమి సర్కార్ ప్రైవేటీకరణకు ఒడిగడుతోందన్నారు. వేలాది మంది పేద విద్యార్థులకు వైద్యవిద్య సీట్లు దక్కనీయకుండా వారి ఆశలపై నీళ్లు చల్లుతోందన్నారు. ఇక సామాన్యులు ఎంత కష్టపడి చదువుతున్నా, పోటీని ఎదుర్కోవడంలో సీటు దక్కక, రష్యా, ఉక్రెయిన్, ఫిలిప్పైన్స్, రష్యా తదితర దేశాలకు వెళ్లాల్సి వస్తోందని వివరించారు. పిల్లల చదువుల కోసం తల్లిదండ్రులు తమ పొలాలు, ఆస్తులను అమ్ముకుంటూ అప్పుల ఊబిలో కూరుకు పోతున్నారన్నారు. ఆదోని, పెనుగొండ, పులివెందుల, మదనపల్లె వంటి రాయలసీమ ప్రాంతాల్లో ఉన్న ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేట్ పరం చేయాలని క్యాబినెట్ మీటింగ్ లో నిర్ణయం తీసుకోవడం వెనుక ప్రాంతీయ వివక్ష స్పష్టంగా కనిపిస్తోందన్నారు. ఇదంతా పక్కా ప్రణాళికతో, వైద్య విద్యను వ్యాపారంగా మలచాలన్న కుట్రే నని విమర్శించారు. చంద్రబాబు నాయుడు ముందు నుంచి కూడా ప్రైవేటీకరణ పై మొగ్గుచూపుతూ, ప్రభుత్వ సొమ్ముతో కట్టిన వాటినన్నిటినీ ప్రైవేట్ కు అప్పచెప్పి సొమ్ములను దండుకోవడం అలవాటేనన్నారు. ఆర్ టి సి ని కూడా ప్రైవేటీకరణ చేసేందుకు ప్రయత్నం చేశారని, ఇప్పుడు ఫైబర్ నెట్ కానీ, ఆరోగ్యశ్రీ ని ప్రైవేట్ ఇన్స్యూరెన్స్ వాళ్లకు అప్పచెప్పుచున్నారన్నారు.

15న మహాధర్నా

ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను కూటమి ప్రభుత్వం తక్షణమే వెనక్కి తగ్గాలని వక్తలు డిమాండ్ చేశారు. లేకపోతే మదనపల్లి పట్టణంలో ప్రజలను, విద్యార్థులను, మేధావులను కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామన్నారు. ఈ మేరకు ఈనెల 15న మహాధర్నాకు పిలుపునిచ్చారు. ప్రభుత్వ ఆలోచనా విధానాన్ని మార్చుకోకపోతే, ఇది విద్యారంగాన్ని నిర్వీర్యం చేసే చారిత్రక తప్పిదంగా నిలిచిపోతుందన్నారు. వైద్యం వ్యాపారంగా మారితే, ప్రాణాన్ని డబ్బుతో కొలవాల్సి వస్తుందని, ప్రభుత్వ వైఖరి మారకపోతే, ప్రజలే మార్చే పరిస్థితి వస్తుందని హెచ్చరించారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి రిటైర్డ్ వైస్ ఛాన్సలర్ రామకృష్ణారెడ్డి, యుటిఎఫ్ జిల్లా నాయకులు పురం వెంకటరమణ, కాంగ్రెస్ పార్టీ రెడ్డి సాహెబ్ బహుజన శ్రీచందు, రిటైర్డ్ ఎంఈఓ రెడ్డప్ప రిటైర్డ్ హెడ్మాస్టర్ ఉత్తన్న, ప్రముఖ న్యాయవాది సోమశేఖర్, పోస్టల్ డిపార్ట్మెంట్ రెడ్డప్ప, నాగరాజు ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మాధవ్, ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అమృత్తేజ, జిల్లా అధ్యక్షుడు సంపత్, ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి అఫ్రీద్, బన్నీ, సుల్తాన్, ప్రేమ్, మున్సిపాలిటీ వర్కర్స్ యూనియన్ రామకృష్ణ, ఆమ్ ఆద్మీ పార్టీ ఇతర ప్రజా సంఘాల నాయకులు విద్యార్థులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి సేవారత్న అవార్డు

విశాలాంధ్ర- లక్కిరెడ్డిపల్లి : ప్రజా సంకల్ప వేదిక ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థాయి సెలెక్షన్ చేసి వివిధ సేవలను గుర్తించి అన్ని రంగాలలో విశిష్ట సేవలందించిన ప్రముఖులకు ప్రజా సంకల్ప వేదిక ద్వారా సేవను గుర్తించి ఉమ్మడి జిల్లాలో శ్రీహరి డిగ్రీ కాలేజ్ బాలాజీ నగర్ ఐటీ దగ్గర ఆదివారం రాష్ట్రస్థాయి సేవరత్న అవార్డు పురస్కారాలు 2025 ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయవాది మధిరె రంగా సాయి రెడ్డి ప్రజా సంకల్ప వేదిక ఆంధ్రప్రదేశ్ జాతీయ అధ్యక్షులు చేతుల మీదుగా సేవరత్న అవార్డు అందుకొని శాలువతో సత్కరించి, సర్టిఫికెట్ అందజేశారు. సందర్భంగా ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయవాది మద్దిరేవుల రామాంజనేయులు అభినందనలు తెలియజేశారు.

9న రైతు పోరుబాట:కన్వీనర్ జీఎన్ భాస్కర్ రెడ్డి

విశాలాంధ్ర-చెన్నూరు : రాష్ట్రవ్యాప్తంగా నియోజకవర్గం స్థాయిలో 9వ తేదీన జరిగే రైతు పోరుబాటను జయప్రదం చేయాలని మండల కన్వీనర్ జీఎన్భాస్కర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నేటి కూటమి ప్రభుత్వం వ్యవసాయం దండగ అనే విధంగా రైతుల నడ్డి విరిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఉల్లి రైతులు గిటుబాటు ధర కోసం ఒకపక్క యూరియా కోసం రైతులు ఇంకొకపక్క ఎదురు చూస్తున్నారన్నారు. అందు కోసం 9వ తేదీన కమలాపురం చావిడి నుండి తాసిల్దార్ కార్యాలయం వరకు జిల్లా అధ్యక్షుడు పోచం రెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి ఆదేశాల మేరకు నియోజకవర్గ ఇన్చార్జి నరేన్ రామాంజల్ రెడ్డి ఆధ్వర్యంలో ర్యాలీ చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ ర్యాలీలో రైతులు వైసీపీ కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోండి

-నేడు సభాభవన్‌లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ నిర్వహణ
-ప్రతి సోమవారం ఉదయం 9.30 నుంచి 10 గంటల వరకు డయల్ యువర్ కలెక్టర్
-ఫోన్ చేయవలసిన ల్యాండ్ లైన్ నెం. 08562- 244437
-డీఆర్వో విశ్వేశ్వర నాయుడు

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ఇప్పటికే ప్రారంభించిన మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించు కోవాలని డీఆర్వో విశ్వేశ్వర నాయుడు ఆదివారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని డిఆర్వో కోరారు.

సభాభవన్ లో పిజిఆర్ఎస్ నిర్వహణ : ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి వాటిని పరిష్కరించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను ఈ సోమవారం సభాభవన్ లో నిర్వహిస్తున్నట్లు డీఆర్వో విశ్వేశ్వర నాయుడు తెలిపారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చును. "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ' అర్జీల స్వీకరణ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంతో పాటు మండల, మున్సిపల్ స్థాయిలో కూడా నిర్వహిస్తామన్నారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి తమ ఫిర్యాదులను

సమీపంలోని మండల కార్యాలయాలు లేదా మున్సిపల్ కార్యాలయాలలో కూడా సమర్పించుకోవచ్చునన్నారు.

డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమం: డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమాన్ని సోమవారం ఉదయం 9.30 నుండి 10 గంటల వరకు జరుగుతుందన్నారు.ప్రజలు 08562-244437 ల్యాండ్ లైన్ నెంబరుకు ఫోన్ చేసి తమ సమస్యలను విన్నవించుకోవచ్చునన్నారు. ప్రజలు ఈ విషయాన్ని గుర్తించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డీఆర్వో ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

మంత్రి లోకేష్‌ను కలిసిన ఎస్టీ సెల్ అధ్యక్షుడు మనోహర్ నాయక్

విశాలాంధ్ర-పెద్దమండ్యం : మండలంలోని రాష్ట్ర ఎస్‌టి సెల్ అధ్యక్షుడు మనోహర్ నాయక్ మంత్రి నారా లోకేష్‌ను విజయవాడ ఉండవల్లి నివాసంలో కలిసి మండలంలోని సమస్యలను తెలియచేశారు. ఈ సంధర్భంగా మనోహర్ నాయక్ మాట్లాడుతూ తంబళ్ళపల్లి నియోజకవర్గం పెద్ద మండ్యం మండలంలో చదువుకునే కాలేజ్ విద్యార్థులకు దగ్గరలో ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ లేదని అందుకోసం ప్రభుత్వ నూతన డిగ్రీ కాలేజ్ మంజూరు చేయాలన్నారు. ,రామా నాయక్ తండా ఎస్టీ గ్రామపంచాయతీలో స్పోర్ట్స్ స్కూల్ మంజూరు చేయాలన్నారు.

ఎనిమిదేళ్ల జీఎస్టీ జలగ వసూళ్లు రూ. 100 లక్షల కోట్లు

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్ ధ్వజం

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : భారతదేశ ఆర్థిక వ్యవస్థను అతలాకుతలం చేసిన వస్తు సేవల పన్ను (జీఎస్టీ) ద్వారా ఎన్డీఏ ప్రభుత్వం ఎనిమిదేళ్ల కాలంలో సుమారు రూ. 100 లక్షల కోట్ల రూపాయలు వసూలు చేసిందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్ ధ్వజమెత్తారు. కడపలోని తన కార్యాలయంలో ఆదివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జలగ లాగా ప్రజల రక్తం పీల్చిన తరహాలో 8 ఏళ్ల కాలం పాటు అక్రమంగా జీఎస్టీ పన్నుల పేరుతో ప్రజలను తీవ్రంగా హింసించిన ఘనత ప్రధాని నరేంద్ర మోడీకి దక్కుతుందన్నారు. సుమారు 30 నుండి 35 శాతం వరకు జీఎస్టీ పన్నులు వసూలు చేసిన ఎన్డీఏ ప్రభుత్వం, ప్రస్తుతం ప్రజలకు మేలు చేస్తున్నట్లు చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ఇప్పటికీ చాలా వస్తువులపై జిఎస్టి అమాంతంగా పెంచి వేశారని ఆరోపించారు. తద్వారా ప్రజల పై మరింత భారం వేస్తున్నారని ఆరోపించారు.

ఈనెల 22వ తేదీ నుండి జీఎస్టీ పన్నులను కొన్ని వస్తువుల కు మినహాయిస్తున్నట్లు ప్రకటించినప్పటికీ, వాటిని జీఎస్టీ మండలి ఇంకా ఆమోదించాల్సి ఉందన్నారు. అయితే ప్రజల ముక్కు పిండి వసూలు చేసిన 100 లక్షల కోట్ల రూపాయల నిధులను ఏమి చేశారు ఇప్పటివరకు ఎన్డీఏ ప్రభుత్వం ప్రజలకు తెలియజేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

కష్టాన్ని నమ్ముకొని పైకెదిగిన ఆచార్య కృష్ణారావు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : తన కష్టాన్ని నమ్ముకొని,నిరంతరం శ్రమించి విశ్వవిద్యాలయ ఆచార్య స్థాయి నందుకొన్న కేఎస్వి కృష్ణారావు అభినందనీయుడని యోగి వేమన విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యులు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి అన్నారు. 2025 సెప్టెంబర్ 5 ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయునిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, విద్యాశాఖమాత్యులు నారా లోకేష్ చేతుల మీదుగా పురస్కారం అందుకున్న సందర్భంగా వైయస్సార్ కడప జిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో ఆదివారం వేమన నగర్ రచయితల సంఘం కార్యాలయంలో కృష్ణారావును ఘనంగా సత్కరించారు. సత్కార గ్రహీత కృష్ణారావు మాట్లాడుతూ రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారమందుకోవడం ఒక మరపురాని సంఘటనగా గుర్తుంచుకుంటానన్నారు. కార్యక్రమంలో రచయితల సంఘం కార్యవర్గం సభ్యులు' మధురకవి' డాక్టర్ వెల్లాల వెంకటేశ్వ రాచారి, ఉపాధ్యాయులు సుగూరు విశ్వనాథం, వల్లెపు నాగరాజు, తప్పెట కొండారెడ్డి, మల్లెబోయిన వెంకటేశ్వర్లు, సుబ్బిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యల పరిష్కరించాలి

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : ఆర్టీసీలో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగు ఉద్యోగులు ఆదివారం స్థానిక నీలం రాజశేఖర్ రెడ్డి భవన్ సీపీఎం ఆఫీస్ లో జిల్లా కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఏపీపీటీడీ అవుట్సోర్సింగ్ అసోసియేషన్ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి గంగాంజనేయులు మాట్లాడుతూ ఆర్టీసీ ఔట్సోర్సింగ్ కార్మికులకు యాజమాన్యం నిర్ణయించిన జీతాలు ప్రకారం కార్మికులకు కాంట్రాక్టర్లు ఇవ్వడం లేదు.ఇచ్చే వేతనాల్లో భారీ వ్యత్యాసాలు ఉన్నాయి. ఔట్సోర్సింగ్ కార్మికులకు లేబర్ యాక్ట్ ప్రకారము కార్మికులకు రావలసిన వేతనాలు ఇవ్వడం లేదు. ఔట్సోర్సింగ్ కార్మికులకు ఈఎస్ఐ,పీఎఫ్ లు సక్రమంగా కాంట్రాక్టర్లు కట్టే విధంగా చర్యలు తీసుకోవాలని, కట్టని కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్ట్ లో పెట్టాలని డిమాండ్ చేశారు.నేషనల్ సెలవులు, పండుగ సెలవులు వర్తింపజేసే విధంగా చర్యలు తీసుకోవాలని, ఎనిమిది గంటల పని విధానం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈఎస్ఐ కార్డులు కాంట్రాక్టర్ ద్వారా ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర సెక్రటరీ రాజారెడ్డి, ఏపీపీటీడీ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా చీఫ్ వైస్ ప్రెసిడెంట్ ఓబుల్ రత్నం, అనంతపురం డిపో ప్రెసిడెంట్ ఎస్ ఆర్ ఖాన్, సిపిఐ జిల్లా నాయకులు కృష్ణ, ఏపీపిటిడి ఔట్సోర్సింగ్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఎరుకుల ఈరన్న,జిల్లా కార్యదర్శి ధర్మానాయక్, జిల్లా కోశాధికారి రామకృష్ణ, జిల్లా జాయింట్ సెక్రటరీ రసూల్, పవన్ పాల్గొన్నారు.

టిప్పర్ల డ్రైవర్ల సమస్యలను పరిష్కరించాలి

విశాలాంధ్ర-రామాపురం: ట్రిప్పర్ల డ్రైవర్ల సమస్యలను పరిష్కరించాలని ఏఐసిసిటియు అన్నమయ్య జిల్లా నాయకులు మావులూరి విశ్వనాథ్ అన్నారు. ఆదివారం మండలంలోని గువ్వల చెర్వులో టిప్పర్లు డ్రైవర్ల. సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. టిప్పర్లు డ్రైవర్లకు తక్కువ జీతం ఇవ్వడం చాలా దారుణం అన్నారు. నిరంతరం ట్రిప్పర్లు డ్రైవర్లు రాత్రి అనక పగలనకా కుటుం బాలను వదిలేసి దూర ప్రాంతాలకు డ్రైవింగ్ చేస్తూ చాలీచాలని జీతాలతో నాన్న అవస్థలు పడుతున్నానన్నారు.వెంటనే టిప్పర్ల డ్రైవర్లకు జీతాలు పెంచి బత్తాలు కూడా పనికి తగ్గ బత్తాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే వారికి భద్రత కలిగించాలని కోరారు. టిప్పర్ల డ్రైవర్ల సమస్యలపై నిరంతరం రాజీలేని పోరాటాలు ఏఐసిసి టి యు చేస్తుంద న్నారు. అనంతరం టిప్పర్ల డ్రైవర్ల రామాపురం మండల నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. ట్రిప్పర్ల డ్రైవర్ల మండల నూతన కమిటీ. అధ్యక్షులుగా ఎ వెంకటరమణ,మండల కార్యదర్శిగా వి. మనోహర్. గౌరవ అధ్యక్షులుగా. మావులూరి విశ్వనాద. ఉపాధ్యక్షులు గా ఎం సెల్వ నిత్యపూజ. కోశాధికారి గా శశికుమార్. సహాయాకార్యదర్శి గా జి రామక్రిష్ణ. కమిటీ సభ్యులు గా ఓబులేసు. చంద్రశేఖర్ రామక్రిష్ణ మహేష్. మహేంద్ర లను 15 మంది తో నూతన మండల కమిటీ నీ. ఎన్నుకోవడం జరిగిందన్నారు.

మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేయడం దారుణం..

మాజీ డిప్యూటీ సీఎం ఎస్‌బి అంజాద్ భాష

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేయడం దారుణమని దీనిని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పూర్తిగా ఖండిస్తుందనీ మాజీ ఉప ముఖ్యమంత్రి అంజాద్ భాష అన్నారు. ఆదివారం ఆయన క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పేద ప్రజలను మోసం చేస్తూనే ఉందన్నారు. పేద ప్రజలకు నాణ్యమైన వైద్యాన్ని అందించేందుకు మహానేత వైయస్ రాజశేఖరరెడ్డి రిమ్స్ నిర్మించారు.. తర్వాత వైఎస్ జగన్ ప్రతి జిల్లాల్లో ఒక్కో మెడికల్ కళాశాలలను నిర్మించారు..పులివెందుల మెడికల్ కాలేజీలో కేటాయించిన 50 సీట్లను కూడా వెనక్కి ఇచ్చిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు బసవరాజు, మల్లికార్జున, కిరణ్, రెడ్డి ప్రసాద్, అజ్మతుల్లా, కో ఆప్షన్ సభ్యురాలు పత్తి రాజేశ్వరి, మాజీ కౌన్సిలర్ ఉమామహేశ్వరి, జిల్లా ఉపాధ్యక్షులు దాసరి శివప్రసాద్, జిల్లా విద్యార్థి విభాగమ అధ్యక్షుడు గురు సాయి దత్త,నగర యువజన అధ్యక్షుడు గుంటి నాగేంద్ర, నగర విద్యార్థి విభాగ అధ్యక్షుడు శివారెడ్డి, నగర ప్రధాన కార్యదర్శి శంకరాపురం సింధు, మహిళా నగర ఉపాధ్యక్షురాలు మల్లేశ్వరి, నాయకులు రామకృష్ణ, పవన్, సలీం సాహెబ్,బన్ను, ఉన్నారు.

సంక్షిప్త వార్తలు

చంద్రగ్రహణంతో ఆలయాల మూసివేత

విశాలాంధ్ర-రాయచోటి రూరల్: శ్రీ భద్రకాళీ సమేత శ్రీ వీరభద్రస్వామి దేవస్థానం నందు చంద్రగ్రహణం సందర్భంగా ఆలయ ముఖద్వారం తలుపులు మధ్యాహ్నం 12: 30 నిముషములకు మూసి వేసి తదుపరి 08.09.2025 వ తేది ఉదయం 5గంటలకు ఆలయ తలుపులు తెరిచి ఆలయమంతయు శుద్ధిచేసి పుణ్యాహవచనం చేసి, సంప్రోక్షణ చేసి తదనంతరం స్వామివారికి నిత్యభిషేకములు జరుగును అని ఆలయ కార్యనిర్వణాధికారి శ్రీ డివి రమణ రెడ్డి, ఆలయ అర్చకులు తెలియజేశారు.

పేకాట ఆడుతున్న పదిమందిని అరెస్ట్ చేసిన పోలీసులు

విశాలాంధ్ర-మైదుకూరు: ఎస్పీ ఈ.జి. అశోక్ కుమార్ ఆదేశాల మేరకు, మైదుకూరు డీఎస్పీ జి.రాజేంద్ర ప్రసాద్ పర్యవేక్షణ లో సిఐ రమణా రెడ్డి మాట్లాడుతూ మైదుకూరు మండలం భైరవకోన నందు శనివారం అర్ధ రాత్రి పేకాట ఆడుతున్న 10 మందిని అరెస్ట్ చేసి వారి వద్ద నుండి 1,57,000 రూపాయలు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేయడం అయినది. పేకాట ఆడుతూ పారిపోయిన 8 మంది పై కూడా కేసు నమోదు చేయడం అయినది. ఈ దాడులలో మైదుకూరు అర్బన్ పీఎస్ ఎస్ ఐ చిరంజీవి తో పాటు సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రతి శనివారం రాత్రి భైరవకోన నందు నిద్ర చేయడానికి వెల్లే ప్రజలు దైవ సంబంధిత కార్యక్రమాలలో మాత్రమే పాల్గొనాలని, అసాంఘిక కార్యక్రమాలలో ఎవరైనా పాల్గొంటే వారి పై కఠిన చర్యలు తీసుకోబడతాయని తెలపడం అయినది.

ఘనంగా పోలేరమ్మ రథోత్సవం

విశాలాంధ్ర-బ్రహ్మంగారిమఠం: వీం బ్రహ్మేంద్రస్వామి వారికి నిప్పు తెచ్చిన శ్రీ కనుమ పోలేరమ్మ ఆలయం వద్ద ప్రతి ఆదివారం, శుక్రవారం, మంగ్లవారం రోజున శ్రీ అమ్మవారి గుడి చుట్టూ శ్రీ కనుమ పోలేరమ్మ అమ్మవారిని ఊరేగింపుగా రథోత్సవంను దేవాదాయ శాఖ కమిషనర్ రామ చంద్రమోహన్ ఆదేశాల మేరకు రథోత్సవాన్ని నిర్వహిస్తున్నామని మేనేజర్ ఈశ్వరయ్య చారి పర్యవేక్షణలో. ఆదివారం ఉభయ దాతలైనా రాయచోటి వాస్తవ్వులు రహమ్మద్, దర్బార్ భాష, భక్తుల మధ్య, రథోత్సవంను నిర్వహించాము,దేవాదాయ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకే ఆలయం మేనేజర్ ఈశ్వరయ్య ఆచారి అమ్మవారి రథోత్సమును నిర్వహిస్తూన్నమని ఈ అవకాశాన్ని భక్తులందరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని శ్రీ కనుమ పోలేరమ్మ అమ్మవారి ఆశీస్సులు పొందగలరని వారన్నారు. ఈ కార్యక్రమం లో ఆలయం అర్చకులు ప్రసాద్ పూజారి,సిబ్బంది చిన్న సుబ్బారాయుడు, అనిల్ కుమార్ రెడ్డి,భక్తులు తది తరులు పాల్గొన్నారు.

జాతీయ మహాసభలను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-రాయచోటి రూరల్: అఖిల భారత విద్యార్థి బ్లాక్ ఏ.ఐ.ఎస్. బి 9 వ జాతీయ మహాసభలు కడప నగర వేదికగా సెప్టెంబర్ 12,13, 14 తేదీలలో జరగనున్నట్లు ఈ మహాసభలను విద్యార్థులు యువకులు, విద్యావంతులు మేధావులు అందరు పాల్గొని జయప్రదం చేయాలని భారత విద్యార్థి బ్లాక్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జయవర్ధన్, రాయలసీమ జిల్లాల కన్వీనర్ సగిలి రాజేంద్ర ప్రసాద్ లు పిలుపునిచ్చారు. జాతీయ మహాసభలకు సంబంధించిన గోడ పత్రాలను రాయచోటిలోని వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ బీసీ హాస్టల్ నందు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జయవర్ధన్, రాజేంద్ర ప్రసాద్ లు మాట్లాడుతూ సమాజంలో విద్యార్థి సంఘాల పాత్ర చాలా కీలకమైనదని, విద్యారంగ సమస్యల పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విధానాల పట్ల విద్యార్థి సంఘాల పోరాటాలు స్ఫూర్తిదాయకమని వారు పేర్కొన్నారు. విద్యార్థి సంఘాలు విద్యా సంస్థలకు విద్యార్థులకు ప్రభుత్వాలకు మధ్య వారధిలా పనిచేస్తూ నిత్యము

విద్యారంగ సమస్యల పట్ల సమస్యల పోరాటాలు నిర్వహించడం హర్షనీయమని వారు కొనియాడారు. అఖిల భారత విద్యార్థి బ్లాక్ 9 వ జాతీయ మహాసభలు కడప నగర వేదికగా జరుగుతున్న శుభ సందర్భంగా విద్యావంతులు మేధావులు, విద్యార్థులు యువకులు పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆశయాలతో ముందుకు సాగుతున్న అఖిల భారత విద్యార్థి బ్లాక్ సోషలిజం శాంతి అభ్యుదయం అని నినాదాలతో ముందుకు సాగుతున్న అఖిల భారత విద్యార్థి బ్లాక్ 9 వ జాతి మహాసభలను జయప్రదం చేయాలని వారు విద్యార్థి లోకానికి పిలుపునిచ్చరు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేస్తూ ప్రైవేటీకరణ విద్యకు ప్రోత్సాహం అందిస్తున్నారని, దేశంలో కార్పొరేటీకరణ కాషాయకరణ ప్రైవేటీకరణ ముందుకు సాగుతున్నాయని, ప్రభుత్వ యూనివర్సిటీలను ప్రైవేటుపరం చేస్తూ నరేంద్ర మోడీ సర్కార్ కుట్ర చేస్తుందని వారు వాపోయారు. కడప నగరంలో జరిగే జాతీయ మహాసభలలో విద్యారంగా సమస్యల పరిష్కారం కోసం, నిరుద్యోగ యువకుల కోసం భవిష్యత్ కార్యాచరణ రూపొందించుకుంటూ ముందుకు సాగడానికి జాతీయ మహాసభలు ఎంతగానో దోహదపడతాయని వారు తెలిపారు. 9వ జాతీయ మహాసభలను విద్యార్థులు మరియు యువకులు మేధావులు విద్యావంతులు అందరు పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏ ఐ ఎస్ బి నాయకులు అఖిల్,ప్రణయ్, కిరణ్, సుశాంత్ తదితరులు పాల్గొన్నారు.

సుదీర్ఘ కృషి ఫలితమే కృష్ణా జలాలు

మొదటి పేజీ తరువాయి

అన్నారు. సత్యసాయి జిల్లా గొల్లపల్లి తండా వద్ద హంద్రీనీవా మెయిన్ కెనాల్ నుండి యర్ర బల్లి చెరువు వైపు ప్రవహిస్తున్న కృష్ణాజలాలను కూటమి నాయకులు కార్యకర్తలతో కలిసి పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ కృష్ణా జలాలు యర్రబల్లి చెరువుకు చేరడం మా దీర్ఘకాల కృషి ఫలితం. రైతుల కష్టాలు తగ్గి, పంటలకు నీటి కొరత ఉండద న్నారు. ప్రతి ఎకరం పచ్చగా మారడం చూడట ం మాకు ఆనందంగా ఉందన్నారు. వెంపల్లె మండల టిడిపి పరిశీలకుడు అజ్జుగుట్టు రఘు నాథరెడ్డి మాట్లాడుతూ హంద్రీనీవా మెయిన్ కెనాల్ నుండి నీరు వస్తూ ఉండడం రైతుల కలలను నిజం చేస్తోందన్నారు. ఈ నీరు వల్ల మండలంలో పంటలు సమృద్ధిగా పండుతాయ న్నారు. కూటమి నాయకులు మాట్లాడుతూ ప్రతి రైతు పొలానికి నీరు అందించడమే మా లక్ష్యమన్నారు. యర్రబల్లి చెరువు నిండితే మొ త్తం పరిసర ప్రాంతాల వ్యవసాయం అభివృద్ధి చెందుతుందన్నారు. రైతుల సమస్యల కోసం పోరాడిననాయకులకు ధన్యవాదాలు తెలిపారు.

నాణ్యమైన వైద్య, విద్య సేవ కోసమే మెడికల్ కాలేజీల పిపిపి విధానం

జిల్లా టీడీపీ అధికార ప్రతినిధి పి.మునిశేఖర్ రెడ్డి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: నాణ్యమైన వైద్య, విద్య సేవ కోసమే మెడికల్ కాలేజీల పిపిపి విధానం అని కడప జిల్లా టీడీపీ అధికార ప్రతినిధి పి.మునిశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం నాడు చాపాడులో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగన్‌మోహన్ రెడ్డి 17మెడికల్ కాలేజీలు నిర్మిస్తాం అని ఆర్భాటంగా ప్రకటించి 2023 డిసెంబర్ నాటికి నిర్మాణంతో పాటు తరగతులు ప్రారంభిస్తాం అని గొప్పగా చెప్పారు. 17 కాలేజీల అంచనా మొత్తం 8480 కోట్లు అని 4ఏళ్లలో మీరు ఖర్చు పెట్టిన మొత్తం 2,125 కోట్లు మాత్రమే అన్నారు. ఇంకా దాదాపు ఈ కాలేజీలు పూర్తి కావాలి అంటే 6300కోట్లు కావాలి అన్నారు. ప్రజలకు వాస్తవాలు చెప్పకుండా కూటమి ప్రభుత్వంపై

ఆరోపణలు చేయడం మంచిది కాదు అన్నారు. భారతీయ యువతలో వైద్య, విద్య కోసం వేలాది మంది రష్యా, బంగ్లాదేశ్, చైనా, వంటి దేశాలకి వెళ్లి విద్య కోసం చదివి ఇండియాకి వచ్చి మళ్లీ ఎఫ్ఎంజీఈ పరీక్షలో కేవలం 20నుంచి 25పర్సెంట్ మాత్రమే పాస్ అవుతున్నారన్నారు. ఈ పరిస్థితులు గమనించి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాణ్యమైన విద్య, విధ్యార్థులకు ప్రస్తుత పరిస్థితుల్లో అందించాలంటే పీపీపీ విధానమే సరైన మార్గం అని దూరదృష్టితో విద్యార్థుల భవిష్యత్తు కోసమే ఈ నిర్ణయం తీసుకున్నారన్నారు. అయ్యా జగన్‌మోహన్ రెడ్డి మీ అనుభవం లేని పరిపాలన వల్ల రాష్ట్రం సర్వనాశనం అయిందని, ఇకనైనా తప్పుడు ప్రచారం మానుకోవాలని కోరారు.

యూరియాకు కొరత లేదు..

రైతులు ఆందోళన చెందవద్దు

- డిసిఎంఎస్ ఛైర్మెన్ జయప్రకాష్

విశాలాంధ్ర-రైల్వేకోడూరు: ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా యూరియా ఎరువు ఉంది, వ్యవసాయ రైతులు ఆందోళన చెందవద్దని జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ (డిసిఎంఎస్) ఛైర్మెన్ యర్రగుండ్ల జయప్రకాష్ రైతులకు భరోసా ఇచ్చారు. ఆదివారం తన కార్యాలయం వద్ద పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎరువులను ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే విక్రయించాలన్నారు. అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. యూరియా బ్లాక్ మార్కెట్ తరలించి కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. యూరియా లేదని ఆరాచక వైసిపి రైతులను తప్పుదోవ పట్టిస్తున్నారని తీవ్రంగా విమర్శించారు. ఎరువులు సరఫరా సక్రమంగా జరుగుతుందన్నారు. ఎరువుల సరఫరాపై రైతుల నుంచి నేరుగా తాను తెప్పించుకున్న ఫీడ్ బ్యాక్ ఆధారంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రివ్యూ చేస్తున్నారన్నారు. అధికారులు ఇచ్చే సమాచారంతో పాటు ఆయా జిల్లాల నుంచి తెప్పించుకున్న ఎరువుల

సమాచారాన్ని పోల్చి చూసిన తరువాత ముఖ్యమంత్రి సంతృప్తి వ్యక్తం చేశారన్నారు. యూరియా కొరత ఉందని వస్తున్న కథనాలపై స్పందించన ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ విజయానంద్ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ ల అధ్వర్యంలో విజిలెన్స్ టీం ఎరువుల దుకాణాలను గోదాములను హెూల్ సేల్ డీలర్ల షాపుల్లో రిటైల్ షాపుల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరిగిందన్నారు. ఫేక్ న్యూస్ పై కఠిన చర్యలు తీసుకోవడానికి ప్రభుత్వం రంగం సిద్ధం చేసిందన్నారు. ఇది రైతుల కూటమి ప్రభుత్వం ఈ ప్రభుత్వంలో రైతులకు అన్యాయం జరగదన్నారు. రైతులకు అన్ని విధాలా అండగా ఉన్నామన్నారు. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంఛార్జి మైనార్టీ నాయకులు మౌలా పఠాన్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయున్ని సన్మానించిన జోగయ్య

విశాలాంధ్ర-బ్రహ్మంగారిమఠం: జిల్లాలో ఉత్తమ ఉపాధ్యాయునిగా అవార్డు అందుకున్న ఉపాధ్యాయు తుపాకుల శ్రీనివాసులను ఘనంగా సన్మానించిన నాయకుడు జోగయ్య పూలమాలతో శాలువలతో సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తుపాను శ్రీనివాసులు 23 సంవత్సరాలుగా ఉపాధ్యాయునిగా పనిచేస్తుండడంతో 2002 ఉపాధ్యాయునిగా బాధ్యతలు చేపట్టి ఎస్ గొల్లపల్లి, ఎద్దులయపల్లి, పాపిరెడ్డి పల్లె పాఠశాలలో పనిచేస్తూ బ్రహ్మంగారిమఠం, ఎస్‌జిటి ఉపాధ్యాయునిగా పనిచేస్తున్నారని ఆయనకు ఈనెల 5వ తేదీన జిల్లాలో ఉత్తమ ఉపాధ్యాయునిగా అవార్డును జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి, జిల్లా ఎస్పీ జీవి, జిల్లా విద్యాశాఖ అధికారి ఎమ్మెల్సీలు రాంగోపాల్ రెడ్డి రాంచంద్రారెడ్డి వారి చేతుల మీదుగా అవార్డును అందుకోవడం జరిగిందన్నారు.

ఇలాంటి మరెన్నో అవార్డులు అందుకోవాలని ఎస్‌టియు యూనియన్ నాయకులు ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరిస్తూ పాఠశాల విద్యార్థులతో చక్కటి విద్యాబో అందిస్తూ ప్రజలకు మంచి పేరు సంపాదించుకున్నారని వారిని సన్మానించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు నారాయణ, రసూల్, సిపిఐ మండల సహాయ కార్యదర్శి చేజర్ల రవి, భాస్కర్, సత్య, తదితరులు పాల్గొన్నారు.

చంద్రగ్రహణం.. సహజ ఖగోళ సంఘటన..

ఆయన మాట్లాడుతూ నేడు చంద్ర గ్రహణం కారణంగా ప్రజలలో ఇప్పటికీ దీనిపై పై అనేక అపోహలు నెలకొని ఉన్నాయని. గ్రహణ సమయంలో ఆహారం తినరాదని, గర్భిణీలు బయటకు రాకూడదని, నీళ్లను తాగరాదని, వంట చేయరాదని, వంటి విశ్వాసాలు సామాజికంగా వ్యాప్తి చెందాయని. ఈ నమ్మకాలకి ఎటువంటి శాస్త్రీయ ఆధారాలు ఏవీ లేవని శాస్త్రవేత్తలు తెలియజేశారాన్నారు. చంద్ర గ్రహణం భూమి నీడ వలన ఏర్పడే ఒక సహజమైన సంఘటన మాత్రమేనని. ఇది మానవ ఆరోగ్యానికి ఎలాంటి హాని చేయదని తెలిపారు. చంద్రగ్రహణం భూమి నీడలో చంద్రుడు ప్రవేశించడం వలన జరుగుతుందని, ఇది కేవలం కంటి ముందు కనిపించే దృశ్య ప్రభావం మాత్రమే నని, దీని వలన మన శరీరంపై, మనసుపై ఎలాంటి ప్రతికూల ప్రభావం ఉండదని సైన్స్ చెప్పుతున్నదని తెలిపారు. ప్రజల్లో అవగాహన కల్పించాలి. పాఠశాలలు, కళాశాలల్లో శాస్త్రవేత్తలతో అవగాహన సదస్సులు నిర్వహించాలి.. మీడియా ద్వారా అపోహలు కన్నా శాస్త్రసత్యాన్ని విస్తృతంగా తెలియజేయాలి, పిల్లలు, యువత రాత్రిపూట టెలిస్కోప్ల ద్వారా చంద్రగ్రహణాన్ని ప్రత్యక్షంగా చూడే అవకాశాలు కల్పించాలి, గ్రామీణ స్థాయిలో సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా అవగాహన కల్పించాలి. మన విశ్వంలో జరిగే సహజ ఖగోళ సంఘటన. దానిని భయపడాల్సిన అవసరం లేదని తెలిపారు. శాస్త్రీయ దృష్టితో చూస్తే ఇది కేవలం ప్రకృతిలో జరిగే ఒక అద్భుతం మాత్రమే. ప్రజలు అపోహలను వదిలి శాస్త్రాన్ని నమ్మాలని పిలుపునిచ్చారు.

దేశ పౌరులందరికీ హక్కు కల్పించింది డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: దేశ పౌరులందరికీ హక్కులు కల్పించినది డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని డాక్టర్ వివి సుబ్రహ్మణ్యం డాక్టర్ రాముడు పేర్కొన్నారు. ఆదివారం కడప పాత రిమ్స్‌లోని బాంసేపు 19వ రాష్ట్ర మహాసభలు జరిగాయి ఈ సమావేశానికి రాష్ట్ర జాతీయ నాయకులు హాజరయ్యారు ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా ఈ సమావేశానికి విచ్చేసిన పీవీ సుబ్రహ్మణ్యం డాక్టర్ రాముడు, డాక్టర్ నాగన్న, డాక్టర్ క్రాంతి కుమార్ ,డాక్టర్ మల్లెల భాస్కర్ లు మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం వచ్చి 70 వసంతాలు పూర్తయినప్పటికీ ఇంకా అసమానతలతోనే నిండు ఉందన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలు ఇంకా విద్యా ఉద్యోగ ఉపాధి అవకాశాల్లో దూరంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ జిల్లాల నుంచి బామ్

సేఫ్ ప్రతినిధులు జిల్లాలోని వివిధ ప్రజా సంఘాల నాయకులు రాజకీయ పార్టీ నాయకులు ఓబయ్య రవిశంకర్ రెడ్డి నిమ్మకాయల శివరాం పిల్లా కుమార్ స్వామి ప్రముఖ లాయర్ సంపత్ కుమార్ రవికుమార్ మహమూద్ ఓబులేష్ శేఖర్ వసంత్ పెంచలయ్య డాక్టర్ నిరంజన్ బండి లెనిన్ ప్రసాద్ వెంకట శివ,అనేకమంది పాల్గొని ప్రసంగించారు.

బహుముఖ ప్రజ్ఞాశాలి సురవరం

- చిత్తూరు జిల్లా నిర్మాణంలో ఆయన పాత్ర అమోఘం
- రాష్ట్ర విభజన నిర్ణయాల్లో ప్రధాన భూమిక
- సుధాకర్ రెడ్డి మరణం అభ్యుదయ, ప్రజాస్వామ్య వాదులకు లోటు
- సమిష్టిగా ఆయన ఆశయాలను కొనసాగిద్దాం
- సంస్మరణ సభలో వక్తల ఉద్ఘాటన

సీపీఐ సీనియర్ నేత, జాతీయ నాయకుడు కీ.శే.సురవరం సుధాకర్ రెడ్డి బహుముఖ ప్రజ్ఞశాలి అని, ఆయన జీవితంలో ఎన్నడూ నిత్య విద్యార్థి గానీ ఉండేవారని పలువురు వక్తలు ఉద్ఘాటించారు. మాజీ ఎంపీ, సిపిఐ సీనియర్ నాయకులు సురవరం సుధాకర్ రెడ్డి సంస్మరణ సభను ఆదివారం తిరుపతి బైరాగిపట్టెడలోని గంధమనేని శివయ్య భవనంలో నిర్వహించారు. ఈ సభకు సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి అధ్యక్షుడిగా వ్యవహరించారు. ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు హరినాథ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ. రామానాయుడు, సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు తదితరులు హాజరయ్యారు. - విశాలాంధ్ర-తిరుపతి

సుధాకర్ రెడ్డి పోరాట పటిమ అజరామరం

మాజీ ఎంపి సురవరం సుధాకర్ రెడ్డి పోరాట పటిమ అజరామరం. ఆయన అంతర్జాతీయ, జాతీయ సామాజిక, ఆర్థిక అంశాలపై పట్టున్న వ్యక్తి. ఏ అంశంపైనైనా అనర్గళంగా మాట్లాడగలిగే మేధావి. ఆయన ప్రసంగాలు ఆకట్టుకునేవి గానూ, ఆలోచింపజేసేలానూ ఉండేవి. సుధాకర్ రెడ్డి ప్రసంగాలకు ఆనాడు ఆకర్షితులైయ్యే వాళ్ళం. ఆయనతో దగ్గర సంబంధాలు లేకపోయినా నాయకుడిగా ఆయన చేసిన కృషి మరచిపోలేనిది. మహానాయకుడు సుధాకర్ రెడ్డి మరణం ఎన్నటికి తీరనింది.

- డాక్టర్ టి.జనార్ధన్, సిపిఐ చిత్తూరు జిల్లా సహాయ కార్యదర్శి

ఆయన ఉపన్యాసాలు ఆలోచింపజేస్తాయి..

సురవరం సుధాకర్ రెడ్డితో కలిసి వున్న మధురానుభూతి ఎప్పటికి మరువలేనిది. ఆయన ఏ అంశంపైనైనా అనర్గళంగా మాట్లాడ గలడు. ఆయన ఉపన్యాసం ఆకట్టుకోవడంతో పాటుగా ఆలోచింపజేసేవి. విద్యార్థి సంఘాల్లో పనిచేస్తున్న సమయంలో అనేక అంశాల్లో ఆయన మాటలు ఆలోచింపజేసి ఆకర్షితుడిని చేశాయి. ఆయన మాటలు కరుకుదనం ఉంటాయి. అదే సమయంలో సౌమ్యులు కూడా.. అలాంటి వ్యక్తి మరణం బాధాకరం. నేటి తరం ఆయన జీవనాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలి.

- మోహన్‌కుమార్ రాజు, తిరుపతి ఛాంబర్ ఆఫ్ కామర్స్, అధ్యక్షులు

బహుముఖ ప్రజ్ఞశాలి సురవరం

సురవరం సుధాకర్ రెడ్డి బహుముఖ ప్రజ్ఞశాలి. ఆయన పోరాట స్ఫూర్తి యువ కమ్యూనిస్టులకు స్ఫూర్తిదాయకం. ఆయన ఆలోచనా విధానం అనుసరనీయం. సమయం దొరికినప్పుడల్లా పుస్తకాలు చదివే ఆయన నిత్య విద్యార్థి. సమాజాన్ని శోధించి, అనేక పరిస్థితులను పరిశోధించి సరైన మార్గనిర్దేశం చేసే గొప్ప వ్యక్తిత్వం ఆయన సొంతం. అన్ని గుణగణాలున్న ధృవతార మరణం బాధాకరం. అభ్యుదయవాది, ప్రజాస్వామ్యవాదులకు తీరని లోటు.

- పి.హరినాథ్ రెడ్డి, సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు

చాక్పీస్ పోరాటంతో ఉద్యమాల్లోకి..

సురవరం సుధాకర్ రెడ్డి కర్నూలు జిల్లా పాఠశాలల్లో చాక్పీసుల కొరత కారణంగా చేపట్టిన పోరాటం ఉద్యమాల వైపునకు పునాది పడింది. పుట్టుకతోనే భూస్వామి కుటుంబంలో జన్మించిన ఆయన అభ్యుదయ భావాలను పునికిపుచ్చుకుని ఉద్యమాలు నడిపారు. వారి తండ్రి స్వాతంత్రోద్యమకారుడు కూడా. ఆ నాటి నుంచి దేశ, రాష్ట్ర రాజకీయాల్లో సురవరంది ప్రధాన పాత్ర. నల్గొండ జిల్లా నుంచి రెండు సార్లు ఎంపిగా ఎన్నికై ప్రధాన అంశాలను పార్లమెంటులో గళం వినిపించారు. కమ్యూనిస్టు పార్టీలో అనేక బేదాభిప్రాయాలు ఏర్పడ్డప్పుడు సానుకూల దృక్పతంతో పరిష్కరించి కార్యకర్తలకు వెన్నుదన్నుగా నిలిచారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా నిర్మాణంలో ఆయన పాత్ర చెరగని ముద్ర. అలాంటి మహానాయకుడి మరణం కమ్యూనిస్టులు, వామపక్ష, అభ్యుదయ వాదులకు తీరని లోటు.

- ఎ.రామానాయుడు, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు

సురవరం జీవతం స్ఫూర్తిదాయకం

ఎంతటి సమస్యనైనా ఓర్పు, నేర్పుతో సుధీర్ఘ ఆలోచనతో చక్కటి పరిష్కారం చూపగల నేర్పరి సురవరం సుధాకర్ రెడ్డి. ఆయన జీవితం స్ఫూర్తిదాయకం. గడ్డు పరిస్థితులెన్నెదురైనా బుద్ధిబలంతో సమయస్ఫూర్తితో ఎదర్కొని మార్గనిర్దేశం చేయగల నేర్పరాయన. అలాంటి గొప్ప వ్యక్తి మరణం అభ్యుదయ వాదులు, కమ్యూనిస్టులకు, ప్రజాస్వామ్యవాదులకు తీరని లోటు.

- పిల్లపాలెం దేవేందర్ రెడ్డి, సిపిఐ సీనియర్ నాయకులు

తప్పును తప్పని ఖండించే నైజం

సౌమ్యస్వభావంతో పాటు తప్పునుతప్పని ఖండించి, నిర్మొహమాటంగా ఎదురించే తత్వం సురవరం సుధాకర్ రెడ్డి సొంతం. ఉమ్మడి రాష్ట్రంలో అనేక సందర్భాల్లో ఆయన ఉద్యమ పోరాటాలు అజరామరం. పార్టీని క్షేత్ర స్థాయి నుంచి విస్తరించడానికి ఆయన చేసిన కృషి ఎనలేనిది. సుధాకర్ రెడ్డితో కలిసి పని చేసిన రోజులు గుర్తు చేసుకుంటే చెరిగిపోని అనుభవాలెన్నో ఎన్నెన్నో. అనేక సందర్భాల్లో ప్రతికూల పరిస్థితులను ఎదురొడ్డి నిలబడి కలిసి పోరాడిన సందర్భాలు నేటికీ గుర్తొస్తున్నాయి. కమ్యూనిస్టు ఉద్యమాల పునర్నిర్మాణానికి ఆయన వేసిన పునాదులు ఎంతో బలమైనవి. సుధాకర్ రెడ్డి లాంటి ఉద్యమ ధ్రువతార మన మధ్య లేకపోవడం బాధాకరం. ఆయన పోరాట స్ఫూర్తి నేటి యువతరానికి ఆదర్శం

- తులసేంద్ర, సిపిఐ సీనియర్ నాయకులు

నిత్య విద్యార్థి..

సురవరం సుధాకర్ రెడ్డితో నేరుగా సంబం ధాలు లేకపోయినా.. ఆయన నిత్య విదార్థిగా ఉండేవారని వింటుండే వాడిని. అనేక సందర్భాల్లో ఆయన ప్రసంగాలు వింటుండేవాడిని. ఎస్వీ యూనివర్సిటీలో విద్యార్థి సంఘం నాయకుడిగా పని చేసినప్పుడు సుధాకర్ రెడ్డి నాయకత్వాన్ని ఒక పిచ్చిగా ఫాలో అవుతుండేవాడిని. అప్పటి నుంచే ఆయన అభిమానిగా ఉండేవాడిని. ఆయన మరణం బాధకరం. అలాంటి గొప్పనేత మన మధ్య లేకపోవడం నన్ను తీవ్రంగా కలచివేసింది.

- డాక్టర్ కె.వి.రమణ, అభ్యుదయ వేదిక రాష్ట్ర అధ్యక్షులు

సురవరంది గొప్ప వ్యక్తిత్వం

సురవరం సుధాకర్ రెడ్డిది గొప్ప వ్యక్తిత్వం. ఆయన ఉమ్మడి జిల్లా నిర్మాణంలో ఆయన పాత్ర ఉంది. సౌమ్యులు, సమస్య ఏదైనా పరిష్కరించ గల సమర్థుడు. ఆయన రాజకీయ జీవనం పలువురికి స్ఫూర్తిదాయం. యువకమ్యూనిస్టులు ఆయనను స్ఫూర్తిగా తీసుకొని పోరాటాలు సాగించాలి. సుధాకర్ రెడ్డి లేని లోటు తీరనిది.

- బుసగాని లక్ష్మయ్య, సిపిఐ సీనియర్ నాయకుడు

అంతర్జాతీయ పరిణామాలపై పట్టున్న గొప్ప వ్యక్తి

అంతర్జాతీయ పరిణామాలపై అనర్గళంగా మాట్లాడగలిగే గొప్ప వ్యక్తి సుధాకర్ రెడ్డి. ఉన్నత జీవితం గడిపిన మహా నాయకుడు ఆయన. తరతరాలుగా వచ్చిన ఆస్తిని విద్యార్థి యువజన సంఘాల ప్రయోజనార్థం విరాళంగా ఇవ్వడం ఆదర్శనీయం.

- వందవాసి నాగరాజు, సిపిఎం జిల్లా కార్యదర్శి

సుధాకర్ రెడ్డి సౌమ్యులు

సుధాకర్ రెడ్డి మాట స్పష్టంగాను, సూటిగాను ఉంటుంది. ఆయన అంత సౌమ్యులు కూడానూ. సుధాకర్ రెడ్డి తండ్రి స్వాతంత్ర్య సమరయోధులు. నిత్యం ప్రజల్లో ఉండే వారు మన మధ్య లేకపోవడం చాలా బాధాకరం. 1975లో దేశంలో ఎమర్జెన్సీ విధించినప్పుడు సిపిఐ భిన్నంగా ఆలోచించి సమర్థించింది. మతోన్మాద శక్తులను దేశం అణచివేతకు ఆనాటి నుంచి కృషి ఉంది. సుధాకార్ రెడ్డి లాంటి వారి ప్రసంగాలు నన్ను ఆలోచింపజేశాయి. ప్రత్యేక తెలంగాణ అంశాన్ని సిపిఎం వ్యతిరేకిస్తే సిపిఐ సమర్థించింది. సుధాకర్ రెడ్డి లాంటివాళ్ళు ఆనాడు కీలక భూమిక పోషించారు. తెలంగాణ ప్రాంతస్త్రఅనేక సమస్యలు దృష్టిలో ఉంచుకునే గొప్ప ఆలోచనలు చేశారు. అలాంటి సంస్కారవంతమైన నేతలకు ఇవాళ అర్పించడం అంటే వారి నుంచి స్ఫూర్తి పొందడమే.

- సీనియర్ జర్నలిస్టు రాఘవ శర్మ

సురవరం ప్రసంగాలకు ఆకర్షితుడయ్యాను..

సురవరం సుధాకర్ రెడ్డి అంతర్జాతీయ, జాతీయ అంశాలను అనర్గళంగా మాట్లాడగలరు. అనంతపురంలో లా చదువుతున్న రోజుల్లో ఆయన ప్రసంగం తొలిసారి విన్నాను. అక్కడితో ఆకర్షితుడై హైదరాబాద్‌లో ఆయనతో తొలిసారి పరిచయం ఏర్పడింది. అప్పటి నుంచి కమ్యూనిస్టు పార్టీలో పని చేశాను. ఆ తరువాత జడ్జిగా ఎంపికైన సందర్భంలో ఆయన వెన్నుతట్టి ప్రోత్సహించారు. ఆయనతో ఆనాటి మధురానుభూతి నేటికీ గుర్తున్నాయి. గొప్పమానవతా వాది. ఆయనను ఆదర్శంగా తీసుకొని నేటి యువ కమ్యూనిస్టులు రాణించాలి. సురవరం మరణం బాధకరమని, తీవ్ర లోటు.

- గుర్రప్పనాయుడు, రిటైర్డ్ జడ్జ్

ఫ్లైఓవర్ బ్రిడ్జి పనులు వెంటనే పూర్తి చేయాలి : సీపీఐ

విశాలాంధ్ర-ములకలచెరువు: ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణం పూర్తికానందున వాహనాలు రాకపోకలు ఇబ్బందులు పడుతున్నారని ములకలచెరువు మండల సమితి భారత కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి సంజనప్ప సహాయ కార్యదర్శి నిజాంద్దీన్ అన్నారు. ఫోర్ వీ హైవే రోడ్డు పెద్ద పాలెం గ్రామంలో నిర్మిస్తున్న బ్రిడ్జి నిర్మాణంలో ఆలసత్వం వహించినందున ఇరువైపుల పోవలసి నటువంటి వాహనాలు ఒకే వైపున పోయేటప్పుడు యాక్సిడెంట్లు జరిగి సుమారు 15 మంది మరణించారు. చనిపోయిన కుటుంబాలకు ప్రభుత్వాలు కాంట్రాక్టు దారులు నష్టపరిహారం చెల్లించాలి పేద కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఫోర్వే పనులు పూర్తికాకనే టోల్గేట్ ఓపెనింగ్ చేసి టోల్గేట్ ఫీజులు వసూలు చేస్తున్నారు. టోల్ గేట్ ప్లాజా చుట్టుపక్కల ఉన్న రైతాంగం వాహనాలకు టోల్ గేటు వసూలు చేస్తూ రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. చుట్టుపక్కల రైతాంగం వ్యవసాయం చేసే పండించిన పంట మార్కెట్కు తరలించే వాహనాలకు కూడా పరిమితమ లేకుండా టోల్గేటు వసూలు చేస్తూ పట్టిపీడిస్తున్నారు కేంద్ర ప్రభుత్వం సంస్థలన్నీ ప్రైవేటీకరణ చేసి రైతుల పైన వాహనాల యజమానుల పైన మాయలేని భారాన్ని మోపుతూ పట్టిపీడిస్తున్నారు కేంద్ర ప్రభుత్వము తీసుకున్న నిర్ణయాలను రాష్ట్ర ప్రభుత్వాలు ప్రశ్నించలేని కూటమి ప్రభుత్వం నెమ్మకి నీరు ఎత్తినట్లు వ్యవహరిస్తున్నారు గ్రామాల్లో రైతాంగం పడుతున్న ఇబ్బందులను రాష్ట్ర ప్రభుత్వం ఏమి పట్టనట్లు వ్యవహరిస్తున్నారు భారత కమ్యూనిస్టు పార్టీ ప్రజా సంఘాలు ప్రభుత్వాన్ని అడుగుతున్నాం దేశానికి అన్నము పెట్టే రైతన్నలు దేశానికి ఎన్ని ముఖాన్ని రైతులు కష్టాలు తెలిసిన వారమని గొప్పలు చెప్పుకుంటూ కాలమెరధిస్తున్న కూటమి ప్రభుత్వానికి సిగ్గు ఉందా అని ప్రశ్నించారు. మొలకలచెరువు మండలం టోల్ గేట్ నిర్మాణం జరిగిన ప్రాంతానికి చుట్టుపక్కల 20 కిలోమీటర్లు మిన హాయిస్తూ టోల్గేటు వసూలు చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను భారత కమ్యూనిస్టు పార్టీ కార్మికులు శ్రామికులు ప్రజల పక్షాన కోరుతున్నామన్నారు. లేనిపక్షమున రైతాంగాని వాహనం డ్రైవర్ సంఘాలను కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని ప్రభుత్వానికి హెచ్చరించారు. అదేవిధంగా ఆర్టీసీ బస్సులులో ములకల చెరువు నుండి మదనపల్లికి టికెట్ చార్జి పెంచుతూ ఒక్క మనిషి పైన పది రూపాయలు వసూలు చేస్తున్నారు. ఇంత పెద్ద మొత్తంలో వసూలు చేస్తున్న చార్జీలు కోట్ల రూపాయలు పజిలపైన మోపుతున్న భారాన్ని ప్రభుత్వానికి సిగ్గులేని విధంగా వ్యవహరిస్తున్నారు రవాణా శాఖ మంత్రి వర్యులు ఈ అక్రమం వస్తువులను ఎందుకు అరికట్ట లేకుండా పోతున్నారని సమాధానం చెప్పాలి ఎలక్షన్ అప్పుడు ప్రజలకు ఇచ్చిన మాటలు ఏమయ్యాయన్నారు. టోల్గేట్ ఫీజులు బస్సు చార్జీలు పెంచినటువంటి విషయాల్లో దోపిడీ అని గుర్తించి ప్రజల్లో మార్పు తీసుకొచ్చి జరగబోయే స్థానిక ఎలక్షన్లో తగిన గుణపాఠం నేర్పుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డప్పు కళాకారుల సంఘం రెడ్డప్ప సుబ్బన్న పాల్గొన్నారు.

ఎమ్మెల్యే వరదను కలిసి ఎస్ఈ

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పంచాయతీ రాజ్ శాఖ ఎస్ఈగా బదిలీపై వచ్చిన మద్దన్న ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డిని ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే వరదను శాలువాతో ఘనంగా సత్కరించి బొకే అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ తోట మహేశ్వర్ రెడ్డి, పంచాయతీ రాజ్ ఏఈ గణేష్లు పాల్గొన్నారు.

ఉరుసు ఉత్సవంలో బేపారి జాకీర్ ఆహ్మద్

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: మీలాద్ ఉన్ నబి మరియు సిద్దవటం ఉరుస్ ఉత్సవాల్లో 14వ తరం సజ్జదనషిన్ సిదోట్ పాలిమాత్ దర్వేష్ సాహెబ్ను రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ డైరెక్టర్ బేపారి జాకీర్ ఆహ్మద్ మర్యాదపూర్వకంగా కలిశారు. అల్లాహ్ మరియు రసూల్ అల్లాహ్ మరియు మా గురుదేవులు హజరత్ మీర్ దుర్వేష్ ఖాద్రి రహ్ వారి ఆశీస్సులు జాకీర్ ఆహ్మద్ కుటుంబంపై ఉండాలని దువా చేసి ఆకాంక్షించారు.

ఎమ్మెల్యే వరదకు లడ్డు ప్రసాదం అందించిన డీలర్ కాచన శ్రీనివాసుల రెడ్డి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ఎమ్మెల్యే నంద్యాల వరద రాజుల రెడ్డి ఆరోగ్యంగా ఉండాలని డీలర్ కాచన శ్రీనివాసుల రెడ్డి శ్రీరామ అపార్ట్మెంట్ వద్ద ఉన్న వినాయకుడి లడ్డూ వేలం పాటలో రూ.50116లతో లడ్డు దక్కించుకొని ఎమ్మెల్యే వరదరాజులరెడ్డికి అందజేశారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే వరద నిండు నూరేళ్ల ప్రజా జీవితంగా ఆయురాయోగ్యాలతో ఉండాలని ఆకాంక్షిం చారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ తలారి పుల్లయ్య, తలారి రమేష్, కేసీ కెనాల్ ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మెన్ ద్వార్శల గురివిరెడ్డి, సన్నాల కొండారెడ్డి, జనసేన నేతలు సుంకర మురళీ, శ్రీనివాసులు రెడ్డి పాల్గొన్నారు.

గుండెపోటుతో సగిలి బాలశౌరి మృతి చెందడం బాధాకరం

బద్వేల్ నియోజకవర్గం వైసీపీ అదనపు సమన్వయకర్త నల్లేరు విశ్వనాథరెడ్డి

విశాలాంధ్ర -అట్లూరు: కలసపాడు మండలము లింగారెడ్డి పల్లె పంచాయతీ హృదయపేట గ్రామ వాస్తవ్యులు, లింగారెడ్డి పల్లె ఎంపీటీసీ సభ్యులు సగిలి రమేష్ తండ్రి సగిలి బాలశౌరి అనారోగ్యంతో కన్నుమూశారు. ఈ విషయం తెలుసుకున్న బద్వేల్ నియోజకవర్గ అదనపు సమన్వయకర్త నల్లేరు విశ్వనాథరెడ్డి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటండి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని అంజుమన్ అహలే ఇస్లాం కమిటీ అధ్యక్షులు వీఎస్ ముక్తియార్ పేర్కొన్నారు. కొర్రపాడు రోడ్డులోని ఈద్గా మైదానంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సంధర్భంగా ప్రముఖ పండ్ల వ్యాపారి కమళాపురం షేక్ దస్తుమియ్యా అండ్ సన్స్ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ సంధర్భంగా 25వ వార్డు టీడీపీ ఇన్చార్జ్ షేక్ ఖాదర్ మాట్లాడుతూ జనాబ్ వీఎస్ ముక్తియార్ ఆధ్వర్యంలో చేపట్టే ప్రతి కార్యక్రమం విజయవంతం అవుతుందన్నారు. చచెట్లను రక్షించడం మనందరి బాధ్యత అని అన్నారు.

జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలు విజయవంతం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: బాషా అథ్లెటిక్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నాడు పట్టణంలోని అనిబి సెంట్ మున్సిపల్ హైస్కూల్ క్రీడా ప్రాంగణంలో అండర్ 18, 20 స్త్రీ, పురుషులకు జిల్లా స్థాయి అథ్లెటిక్స్లో పోటీలు నిర్వహించారు. ఇందులో జిల్లా నలుమూలల నుండి 120మంది క్రీడాకారులు పాల్గొన్నారు. వీరికి 100మీటర్లు, 200మీ, 400మీ, 800మీటర్ల లాంగ్ జంప్, జావెలిన్ త్రో, షాట్ పుట్, హైజంప్, ఈవెంట్స్లో పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలె గెలుపొందిన వారికి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ క్రీడలలో రాష్ట్ర స్థాయి క్రీడలకు 20మంది క్రీడాకారులు ఎంపికయ్యారు. వీరు సెప్టెంబర్లో 26, 27, 28వ తేదీ లలో ఏలూరులో జరగబోయే ఏపీ స్టేట్ జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్లో జిల్లా తరపు ప్రాతినిధ్యం వహిస్తారని అన్నారు. ఈ క్రీడల నిర్వహణలో వ్యాయామా సంచాలకులు శివారెడ్డి, రాఘవ, నాగేశ్వర రావు, ఖాదర్ రెడ్డి, దిలీప్, హసీనా, లక్ష్మి, అధ్భుత కుమార్, గిరి, సీనియర్ క్రీడాకారులు రబ్బాని, రఫీ సహకరించారని వారందరికి నిర్వాహకులు వై.అహమర్ బాష, కార్యదర్శి భాషా అథ్లెటిక్స్ ఫౌండేషన్ మరియు జిల్లా అథ్లెటిక్స్ సంఘం ధన్యవాదాలు తెలిపారు.

డయాలసిస్ ఐసీయూ యూనిట్ మంజూరు చేయండి

విశాలాంధ్ర-మదనపల్లి : రాష్ట్ర హజ్ కమిటీ సభ్యులు పఠాన్ ఖాదర్ ఖాన్ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ ను శ్రీకృష్ణ ఏసి కళ్యాణ మండపంలో మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా మదనపల్లి ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధిపై వారి దృష్టికి తీసుకువెళ్లారు జిల్లా ప్రభుత్వ హాస్పిటల్ కావడంతో చుట్టుపక్కల నియోజకవర్గ లైలా తంబళ్లపల్లి పీలేరు పుంగనూరు ప్రజలు మదనపల్లి జిల్లా ఆస్పత్రికి అత్యధిక శాతంలో రావడంతో ఇక్కడ ఎమర్జెన్సీ యూనిట్ లేక తిరుపతికి అత్యవసర పరిస్థితులలో రెఫర్ చేస్తున్నారని మార్గమధ్యంలోనే అనేక ప్రాణాలు గాలిలో కలుస్తున్నాయని మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. అత్యవసర విభాగం డయాలసిస్ కేంద్రాలను మదనపల్లి ఆస్పత్రికి మంజూరు చేయాలని తెలిపారు. సాను కూలంగా స్పందించిన మంత్రి తప్పకుండా చేస్తానని హామీ ఇచ్చారు.

ఈద్గా మైదానంలో 150చెట్లు నాటిన ఎమ్మెల్యే వరద, ముక్తియార్

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పట్టణంలోని స్థానిక భగత్సింగ్ కాలనీలోని ఈద్గా మైదానంలో ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి మరియు అంజుమన్ అహలే ఇస్లాం కమిటీ అధ్యక్షులు వీఎస్ ముక్తియార్లు 150చెట్లను నాటారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి మాట్లాడుతూ చెట్లను పెంచడం చాలా మంచి కార్యక్రమం అని, చెట్లు కూడ పది అడుగులు మైన ఇంత పెద్ద చెట్లు నాటడం చాలా మంచిది అని, చెట్లు నాటడమే కాకుండా చెట్లను పరిరక్షించి బ్రతికించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, అలాగే చెట్లు పెంచడం వల్ల ఆక్సిజన్ మంచి గాలి, మంచి వాతావరణాన్ని ఉంటాయి కాబట్టి చెట్లను ప్రతి ఇంటిలో చెట్లను పెంచడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. అంజుమన్ అహలే ఇస్లాం కమిటీ అధ్యక్షులు వీఎస్ ముక్తియార్ మాట్లాడుతూ చెట్లను జాగ్రత్తగా పెంచి పోషించే బాధ్యత ప్రతి ఒక్కరిది అని, ఈద్గాలో 150చెట్లను జాగ్రత్తగా పెంచి మంచి వాతావరణాన్ని కల్పించడం ప్రభుత్వం కూడా చెట్లను పెంచాలని, అందువల్ల మంచి గాలి, మనిషి ఆరోగ్యంగా ఉండాలంటే చెట్లను ప్రతి ఒక్కరూ పెంచాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అంజుమన్ ఇస్లాం కమిటీ ప్రధాన కార్యదర్శి ఇలియాస్, ఉపాధ్యక్షులు మొహమూద్, మాజీ అధ్యక్షులు బాష, అంజుమన్ సభ్యులు ఖలీల్, నజీర్, మున్నా, ఖాదర్ బాష, షబ్బీర్, ఖాదర్ వలి, స్వచ్ఛంద సంస్థలు, స్వర్ణకారులు, మార్కెట్ కమిటీ ప్రజలు పాల్గొన్నారు.

ఎరువులు అందించడంలో కూటమి ప్రభుత్వం విఫలం
వైసిపి సమన్వయకర్త నిస్సార్ అహ్మద్

విశాలాంధ్ర- మదనపల్లె : అన్నదాతలపై కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యం చూపిస్తోందని, అవసరమైన సమయంలో ఎరువులు అందించడంలో వైఫల్యం చెందిందని మదనపల్లె వైసిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ విమర్శలు గుప్పించారు. ఆదివారం వైసిపి కార్యాలయంలో నిస్సార్ అహమ్మద్ ఆధ్వర్యంలో ఎరువుల బ్లాక్ మార్కెట్ పైన అన్నదాత పోరుబాట పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిస్సార్ అహమ్మద్ మాట్లాడుతూ ఎరువుల బ్లాక్ మార్కెట్ పైన వైసిపి ఆధ్వర్యంలో ఈనెల 9న అన్నమయ్య జిల్లా కేంద్రం, రాయచోటిలో నిరసన కార్యక్రమం నిర్వహించి, జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేస్తామన్నారు.వైసిపికి మద్దతుగా నిలిచిన రైతాంగానికి యూరియా ఇవ్వకుండా అధికారులపై వత్తిడి తెస్తున్నారన్నారు. గతంలో వైసిపి అధికారంలో ఉన్న సమయంలో జగన్మోహన్ రెడ్డి పార్టీలకు అతీతంగా అందరికి న్యాయం చేశాడని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఓట్ చోర్.. ఘద్దీ చోడ్..పోస్టుకార్డు ఉద్యమంలో రెడ్డి సాహెబ్

విశాలాంధ్ర- మదనపల్లె : బిజెపి దొంగోఓట్ల రాజకీయానికి నిరసన తెలియజేస్తూ ఓట్ చోర్.. ఘద్దీ చోడ్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని మదనపల్లె సీనియర్ కాంగ్రెస్ నాయకులు రెడ్డి సాహెబ్ తెలిపారు. మదనపల్లె పట్టణంలో ఎన్ఎస్ యూఐ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు సి.సాయిసంపత్ ఆధ్వర్యంలో సేకరించిన పోస్ట్ కార్డులను ఆదివారం స్థానిక హెడ్ పోస్టాఫీస్ కార్యాలయం నుంచి పోస్టు ద్వారా రాష్ట్రపతికి పంపారు. షేక్ రెడ్డి సాహెబ్ మాట్లాడుతూ ఏఐసీసీ ఆదేశాల మేరకు దేశవ్యాప్తంగా పోస్ట్ కార్డులు సేకరించి రాష్ట్రపతికి పంపించే క్రమంలో భాగంగా మదనపల్లెలో ఎన్ఎస్ యూఐ ఆధ్వర్యంలో సేకరించిన పోస్ట్ కార్డులను రాష్ట్రపతికి పంపుతున్నామన్నారు. ఈసీతో కలిసి కేంద్ర ప్రభుత్వం ఓట్ల దొంగతనానికి పాల్పడుతుందని, దేశం యావత్తు ప్రజలకు తెలిసిపోయిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు సంపత్, రాష్ట్ర కార్యదర్శి తేజ, మదనపల్లె కాంగ్రెస్ టౌన్ మాజీ కార్యదర్శి మహమ్మద్ అలీ, విద్యార్థి సంఘ నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పిటిఎం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర స్థాయిని పెంచండి



విశాలాంధ్ర- పెద్ద తిప్ప సముద్రం: పెద్ద తిప్ప సముద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం స్థాయిని పెంచాలని ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ కు వినతి పత్రం అందజేశారు. పిటిఎం చెందిన భారతీయ జనతా పార్టీ జిల్లా కన్వీనర్ పూల నాగరాజు మదనపల్లి కి వచ్చిన మంత్రి నీ కలిసి విన్నవించారు. ఆసుపత్రి స్థాయిని పెంచి 24 గంటలు డాక్టర్ల పర్యవేక్షణ ఉండాలని. 30 పడకల ఆసుపత్రిగా మార్చాలని వివరించారు. అందుకు సానుకూలంగా మంత్రి స్పందించినట్టు వారు తెలిపారు.

స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీల కసరత్తు

విశాలాంధ్ర- పీలేరు: పీలేరులో రానున్న స్థానికసంస్థల ఎన్నిలకు ఇరుపార్టీల నేతలు ఇప్పటినుంచే కసరత్తులు చేస్తున్నట్లు సమాచారం. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డ 15 నెలల కాల వ్యవధిలో ఎన్నికల్లో ఇచ్చిన హామీలలో సూపర్ సిక్స్-సూపర్ హిట్టుగాఅమలుచేసి సూపరిపాలన,సంక్షేమం, అభివృద్ధిచేస్తున్నామని నేతలు అంటున్నారు. స్థానికసంస్థలల్లో తమ సత్తాచాటేందుకు బలమైననాయకులను బరిలోకి దింపేందుకు అధిష్టానం ఆదేశాలతో సన్నాహాలు చేస్తున్నారు. మరోపక్క వైసీపీ కూడా కూటమి ప్రభుత్వవ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, 15 నెలల అధికారంలోకి వచ్చిన ఒక్క హామీ కూడా నెరవేర్చలేదని ప్రజల్లో విస్తృతంగాప్రచారం చేస్తున్నారు. మరోపక్క పార్టీని బలోపేతం చేస్తు సాధారణ ఎన్నికలను ఎదురు కోవాలంటే స్థానిక సంస్థలే కీలకమని ఎన్నికల్లో గట్టి నాయకులను పోటీ బరిలోకి దింపేందుకు వైసీపీ అధిష్టానం ఆదేశాల ప్రకారం సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. అయితే కూటమి పార్టీకి వైసీపీకీస్థానిక సంస్థలే ప్రధాన కీలకం కానున్నాయి. అయితే గతంలో లాగా ఏకగ్రీవం అవుతాయో లేదా ఎన్నికలు జరుగుతాయో అనేది వేచి చూడాల్సిందే. ప్రస్తుతం ఏపీలో స్థానిక సంస్థల ఎన్నికలకు ఈసీ కసరత్తుచేస్తుంది. 2026 జనవరిలో ఏపీలో స్థానిక సంస్థల ఎన్నికలు, జనవరిలోనే ఎన్నికల నోటిఫికేషన్, ఫలితాలు : ఏపీ ఎన్నికల కమిషనర్ నీలం సాహ్ని,2025 అక్టోబర్ 15లోగా వార్డుల పునర్విభజనరిజర్వేషన్ల ప్రక్రియ పూర్తి చేయాలని ఈసీ ఆదేశంనవంబర్ 15లోగా ఓటర్ల జాబితా సిద్ధం చేయాలి. నవంబర్ 30లోగా పోలింగ్ కేంద్రాల ఖరారు.ఈవీఎంలు సిద్ధం చేయాలని ఈసీ ఆదేశం. డిసెంబర్ 15లోగా రిజర్వేషన్లు ఖరారు చేయాలని ఆదేశాలు జారీచేశాయి. ఇప్పటికే సోషల్ మీడియాలో పత్రికలలో వైరల్ అవుతున్నాయి. ఏది ఏమైనా ఇరు పార్టీల నేతల దృష్టి జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలపై కసరత్తులు ప్రారంభించాయి.

మిట్స్‌కు జాతీయ స్థాయిలో అరుదైన గుర్తింపు

విశాలాంధ్ర-మదనపల్లె: మిట్స్ ఇంజినీరింగ్ కళాశాలకు జాతీయ స్థాయిలో అరుదైన గుర్తింపు లభించిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి. రామనాథన్ అన్నారు. 2025 సంవత్సరానికి అత్యుత్తమ విద్యాసంస్థల జాబితాను కేంద్ర విద్యాశాఖ తాజాగా విడుదల చేసింది. అందులో కళాశాలకు ఇంజనీరింగ్ కళాశాలల విభాగంలో 201 నుంచి 300 స్థానం కళాశాలగా గుర్తింపు లభించిందని ఆయన అన్నారు. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ర్యాంకింగ్ ఫ్రేమ్‌వర్క్ (యెన్.ఐ.ఆర్.ఎఫ్) 2025 కింద యూనివర్సిటీలు, కాలేజీలు, రీసెర్చ్ ఇన్‌స్టి ట్యూషన్లు, ఇంజినీరింగ్, మేనేజ్‌మెంట్, ఫార్మసీ, మెడికల్.. ఇలా మొత్తం 13 విభాగాల్లో ర్యాంకులకు ప్రకటించారని, అందులో కళాశాలకు ఈ ఘనత లభించిందని ఆయన అన్నారు.. ఈ సంవత్సరమే కళాశాల డీమ్డ్ యూనివర్సిటీగా మారిందన్నారు. మిట్స్ యూనివర్సిటీని ప్రపంచ స్థాయిలో ఒక గుర్తింపుకు పాటుపడతామని యూనివర్సిటీ ఫౌండర్, ఛాన్సలర్ డాక్టర్ యెన్. విజయ భాస్కర్ చౌదరి అన్నారు. యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ సి. యువరాజ్, రిజిస్ట్రార్ డాక్టర్ డి.ప్రదీప్ కుమార్‌లు హర్షం వ్యక్తం చేసారు.

అన్నదాత పోరును విజయవంతం చేయాలి

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : రైతు సంక్షేమం గురించి కూటమి ప్రభుత్వం పట్టించుకోవడంలేదని, అన్నదాతలకు వైసీపీ అండగా నిలుస్తుందని మండల అధ్యక్షులు రామిరెడ్డి ధ్వజారెడ్డి పేర్కొన్నారు. వైసీపీ రాష్ట్ర అధ్యక్షులు జగన్, మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు ఆదేశాల మేరకు ఆదివారం ఉదయం వైసీపీ ప్రధాన కార్యాలయంలోఅన్నదాత పోరుకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ధ్వజారెడ్డి మాటాడుతూ ఈ పోరాటంతో మొద్దు నిద్రలో ఉన్న కూటమి ప్రభుత్వం కళ్లు తెరిపిద్దామని పిలుపునిచ్చారు. 9న జరిగే అన్నదాత పోరు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి రత్నమ్మ, సర్పంచులు హరి కృష్ణారెడ్డి, చంద్ర శేఖర్, చంగల్ రెడ్డి, శివయ్య, ఆర్వీ రమణ, ఎంపి టిసిలు మల్లిఖార్జున, ఆంజనేయులు, శివయ్య, బిసినేతలు శిద్దయ్య, పట్టణ అధ్యక్షులు సిహెచ్ రమేష్,రాజేంద్ర, కృష్ణారెడ్డి, రాజగోపాల్,బాల, శిద్దయ్య,రమణ,రఘు, నాగరాజు,శంకరయ్య, రమణా రెడ్డి, గౌతం, సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

కో- ఆపరేటివ్ టౌన్ బ్యాంక్ “101” వ వార్షిక మహజన సభ

విశాలాంధ్ర-మదనపల్లె: మదనపల్లి కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంక్ “101”వ వార్షిక మహజన సభ సమావేశం ఆదివారం బ్యాంక్ ప్రధాన కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశానికి బ్యాంకు చేర్మేన్ నాదెళ్ల విద్యాసాగర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సమావేశంలో 2024-2025 సంవత్సరానికి వార్షిక నివేదికను సమర్పించారు. ప్రస్తుతం ఆర్థిక సం” -31-02 2025 తేదీకి బ్యాంకు డిపాజిట్ల రూ.91.66 కోట్లు కాగా ప్రభుత్వం మంజూరు చేసిన రుణాలు 66.86 కోట్లు గా ఉన్నాయన్నారు. సభ్యుల వాటాధనం 2.31 కోట్లు, బ్యాంకు వ్యాపారం 112. 84 కోట్లుగా ఉన్నాయని తెలిపారు. సభ్యులకు 10%. డివిడెండు చెల్లిస్తున్నట్లు తెలిపారు. బ్యాంకు వ్యాపార పరిధిని ప్రస్తుత ఉన్న పరిధి నుండి సమీప జిల్లాలైన చిత్తూరు, తిరుపతి, వైఎస్సార్ కడప, శ్రీసత్యసాయి, అన్నమయ్య జిల్లాలు మొత్తం విస్తరించే విధంగా ప్రతి పాదనలు పంపామన్నారు. త్వరలోనే దీనికి

అనుమతి లభిస్తుందని తెలిపారు. బ్యాంక్ శత వార్షిక సంబరాలు అక్టోబర్ నెలలో ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈవేడుకలకు మదనపల్లె పట్టణం ప్రజలందరిని ఆహ్వానించి గణంగా నిర్వహిం చుడి నిర్ణయించామని తెలిపారు.ఈ సమావేశంలో వైస్ చైర్మన్ భాస్కర్ కుమార్, డైరెక్టర్స్ ఎస్. రవీంద్ర నాథ్ ఎన్. ముక్తియార్ ఖాన్,ఆర్.సోమమేఖర్, నాదేళ్ళ వెంకటేశ్వర ప్రసాద్ (శివ) ఆకుల కష్ణమూర్తి, జోశపాళెం దేవేంద్ర,పి సర్దారన, ఆర్. భాస్కర్, వి.నరంజన్ ప్రొఫైసినల్ డైరెక్టర్ కోటేశ్వర రావు, విజయ కుమార్, బ్యాంకు ముఖ్య కార్యనిర్వాణాధికారి, పి.వి. ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి :సిపిఐ

విశాలాంధ్ర-మదనపల్లె: రాష్ట్ర మంత్రి మండలి సమావేశంలో ప్రభుత్వం తీసుకున్న వైద్య కళాశాలల పీపీపీ విధాన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆదివారం సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో సిపిఐ అన్నమయ్య జిల్లా సహాయ కార్యదర్శి తోపు కృష్ణప్ప, నియోజకవర్గ కార్యదర్శి మురళి మాట్లాడుతూ పీపీపీ విధానం అమలు చేస్తే వందలాది మంది ప్రతిభగల విద్యార్థులకు ఎంబీబీఎస్ విద్య దూరమౌతుందని పేర్కొన్నారు. జగన్ ప్రభుత్వం 107, 108 ఉత్తర్వుల్ని తీసుకువచ్చి నూతన మెడికల్ కళాశాలల్లో 50 శాతం ఎంబీబీఎస్ సీట్లను బీ, సీ కేటగిరీలుగా విభజించిందన్నారు.మంత్రి నారా లోకేశ్... యువగళం పాదయాత్రలో... తాము అధికారం లోకి వచ్చాక 107, 108 జీవోలను 100 రోజుల్లోనే రద్దు చేసి వైద్య కళాశాలలను నూరుశాతం ప్రభుత్వ కళాశాలలుగా కొనసాగిస్తామని హామీ ఇచ్చారని గుర్తుచేశారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న మోసాన్ని విద్యార్థుల్లోకి, ప్రజల్లోకి తీసుకెళ్లి ఆందోళనలు చేపడతామని వారు కూటమి ప్రభుత్వానికి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి మాధవ్, ఏఐఎస్ఎఫ్ మదనపల్లి నియోజకవర్గ సహాయ కార్యదర్శి సాయికిరణ్, పాల్గొన్నారు.

ఎంపీ. మిద్దున్ రెడ్డినికలసిన సునీల్ రెడ్డి

విశాలాంధ్ర- పీలేరు: రాజంపేట ఎంపీ. పెద్దిరెడ్డి వెంకట మిద్దున్ రెడ్డిని హైదరాబాద్‌లోని అయన స్వగృహంలో పీలేరు యంగ్ స్టార్, వైసీపీ నేత, వైస్సార్సీపీ యువజన జిల్లా కార్యదర్శి మిన్నం రెడ్డి సునీల్ రెడ్డి కలిశారు. మిద్దున్ రెడ్డి అందరిని ఆప్యాయంగా ప్రతి ఒక్కరిని పలకరించారు. అక్రమంగా పెట్టిన కేసులు ఎంతో కాలం నిలవవని, వైసీపీ కార్యకర్తలు, అభిమానులు ధైర్యంగా ఉండాలనివైసీపీ పార్టీని బలోపేతం చేయాలని తెలిపారు. ఎంపీని కలసిన వారిలో వజ్రాల కరీముల్లా, వినోద్ కుమార్, వరు సాయిలు పాల్గొన్నారు.

సాధారణ ప్రసవం విజయవంతం..
వైద్యాధికారి డాక్టర్ రమేష్ వెల్లడి

విశాలాంధ్ర-కడప : కడప నగరంలోని అక్కాయపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి డాక్టర్ రమేష్ ఆదివారంనాడు సాధారణ ప్రసవం విజయవంతం చేశారు.కడపలోని ఆలంకాన్ పల్లి చెందిన 26సంవత్సరాల మాధవి 3వ గర్భంతో నెలలు నిండి నొప్పులతో వచ్చిన ఆమెకు సాధారణ ప్రసవం విజయవంతంగా నిర్వహించామని,శిశువు 3.5 కేజీల బరువుందని తల్లి మరియు శిశువుకు 4డిఎస్ స్క్రీనింగ్ నిర్వహించామని,శిశువుకు జీరో డోస్ టీకాలు ప్రోటోకాల్ ప్రకారాం ఇచ్చామని వైద్యాధికారి డాక్టర్ రమేష్ పేర్కొన్నారు.ఈ ప్రసవంలో నర్సులు లక్ష్మీ,నయోమి,మేరీ రాణి, ఏ ఎన్ ఎం లక్ష్మీ నరసమ్మ, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజలకు అండగా ఉండేది కూటమి ప్రభుత్వమే

- కడప జిల్లా డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి

విశాలాంధ్ర-అట్లూరు: రాష్ట్ర ప్రజలకు అండగా ఉండేది కూటమి ప్రభుత్వమేనని ఉమ్మడి కడప జిల్లా డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 2024 ఎన్నికల హామీలలో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలలో ప్రధానమైన హామీలు అన్నింటిని ఒక్కొక్కటిగా నెరవేర్చి ప్రజలకు అండగా నిలిచింది కూటమి ప్రభుత్వమేనని ఆదివారం బద్వేల్ ఎన్జీవో కాలనీ మంచూరు నివాసంలో ఓ ప్రకటనలో తెలిపారు. కూటమి ప్రభుత్వం గెలిచిన తర్వాత ముందుగా 4000 రూపాయలు పెన్షన్, పేద కుటుంబాల గురించి కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు అందజేశారని, ప్రతి విద్యార్థికి ఆర్థిక భరోసా కల్పిస్తూ కుటుంబంలో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమంది తల్లుల ఖాతాల్లో తల్లికి వందనం పథకం ద్వారా 13 వేల రూపాయలు అందజేసినట్లు గుర్తు చేశారు. రైతుల కష్టాలను అర్థం చేసుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, వ్యవసాయ శాఖ మంత్రి కింజరపు అచ్చెన్నాయుడు కేంద్ర మంత్రి కింజరపు రామ్మోహన్ నాయుడు కలిసి కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న పథకంలో భాగంగా అన్నదాత సుఖీభవ ద్వారా మూడు విడతల రూపంలో రాష్ట్రానికి సంబంధించి 5000 వేల రూపాయలు, కేంద్రానికి సంబంధించి 2000 వేల రూపాయలు చొప్పున 7000 రూపాయలను రైతుల ఖాతాలలో వేసినట్టు కొనియాడారు. అలాగే ఇటీవల మహిళలు ప్రయాణించే సమయాలలో ఇబ్బందులు పడకూడదని గ్రహించి గత నెల ఆగస్టు 15 నుండి ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించారని గుర్తు చేశారు. ఒకవక్క ప్రభుత్వ సంక్షేమాలు 90 శాతం పూర్తి చేసి, మరోపక్క ప్రతి గ్రామాలలో అభివృద్ధి పనులు చేస్తూ ప్రజలు కష్టాలను తీరుస్తున్నది కూటమి ప్రభుత్వ నాయకులేనని ప్రజలు దీనిని గమనించాలని కోరారు. గత ప్రభుత్వంలో ఏ గ్రామం కూడా ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదని, అలాంటి వైసిపి నాయకులు నేడు చెపుతున్న అబద్దపు మాటలను పక్కన పెట్టి నిజమైన అభివృద్ధి సంక్షేమం అందజేస్తున్న నాయకులు వెంట, ప్రభుత్వాలు వెంట ఉండాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. నిరంతరం రాష్ట్ర ప్రజల కోసం, రాష్ట్ర అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వ నాయకులు అడుగులు వేస్తున్నారని మంచూరు సూర్యనారాయణ రెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల క్రియాశీలు నాయకులు అరవ శ్రీనివాసులు రెడ్డి తదితరులు ఉన్నారు.

రాయలసీమ అభివృద్ధి మండలి ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర-పులివెందుల: రాయలసీమ సమగ్రాభివృద్ధి కోసం ప్రత్యేకించి రాయలసీమ అభివృద్ధి మండలి ఏర్పాటు చేయాలని సామాజిక విశ్లేకులు సదా ఓబులెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయలసీమకు పొరుగున ఉన్న కర్ణాటక రాష్ట్రంలోని బళ్ళారి, రాయచూరు, బీదర్, కలుబుర్గి. యాదగిరి, కొప్పల్, విజయనగర జిల్లాల అభివృద్ధి కోసం వెనుక బడిన జిల్లాలుగా గుర్తించి ఇతర సమానంగా ఉండాలనే ఉద్దేశతో రాజ్యాంగం లోని ఆర్టికల్ 371(జె)ను 2012లో అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ నేతృత్వం లోని కాంగ్రెస్ ప్రభుత్వం 118వ రాజ్యాంగ సవరణ చేసి అభివృద్ధి మండలి ఏర్పాటు చేశారన్నారు. .ప్రతి సంవత్సరం ఆ ప్రాంత అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం రూ.3000కోట్ల విడుదల చేస్తోందన్నారు. అలాగే పక్కనే ఉన్న రాయలసీమ కూడా వెనుక బడిన ప్రాంతమే కనుక రాజ్యాంగ సవరణ చేసి అభివృద్ధి మండలి ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఇతర ప్రాంతాలతో సమానంగా అభివృద్ధి చెందే విధంగా తగిన నిధులు విడుదల చేయాల్సిన ఆవశ్యకత కూడా ఉందన్నారు. ఈ విషయమై ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు ప్రభుత్వం అసెంబ్లీ చర్చించి బిల్లు పాస్ చేసి కేంద్ర ప్రభుత్వానికి సిఫారసు చేయాలని ఆయన కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబు రాయలసీమ వాసిగా చొరవ తీసుకొని కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడాలని ఆశిస్తున్నామన్నారు. .రాయలసీమ ప్రాంతానికి చెందిన పార్లమెంటు సభ్యులు లోకసభలో ప్రస్తావించాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్రం తగు చొరవ తీసుకునే విధంగా పార్లమెంటు సభ్యులు పోరాడాలని కోరుతున్నట్లు ఓబులరెడ్డి తెలిపారు.

ఉచిత విద్య ఉపాధ్యాయ బృందం సేవలు ఆదర్శం

- న్యాయవాది రంగసాయిరెడ్డి

విశాలాంధ్ర-పులివెందుల: స్నేహిత అమృత హస్తం సేవాసమితి ఉచిత విద్య ఉపాధ్యాయ బృందం సేవలు ఆదర్శమని ఏపీ హై కోర్ట్ న్యాయవాది మదిరే రంగసాయి రెడ్డి పేర్కొన్నారు. కడప పట్టణం లో శ్రీహరి డిగ్రీ కళాశాల లోఆదివారం ఏర్పాటు చేసిన ప్రజా సంకల్ప వేదిక విస్తృత సమావేశం లో రాష్ట్ర స్థాయి సేవా రత్న అవార్డు ప్రదానోత్సవ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పులివెందుల నియోజకవర్గంలోని స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అనేక విశిష్ట సేవా కార్యక్రమాలలో ఉచిత విద్య ఉపాధ్యాయ బృందంచే గత 16సంవత్సరాలుగా చేపడుతున్న పేద, మధ్యతరగతి విద్యార్థుల కొరకు ఉచిత కోచింగ్ లు, పలు విద్యా పరమైన సేవలు అమోఘం అని, దాదాపు ప్రభుత్వ మరియు ప్రయివేట్ రంగాలలో విధులు నిర్వహిస్తున్న 39 మంది ఉపాధ్యాయ, అధ్యాపక బృందం ఒకే వేదిక పై స్వచ్ఛందంగా సేవలు అందించడం ఆదర్శవంతమైనవి అని, అలాగే కోవిడ్ లాంటి విపత్తు లలో కోవిడ్ ఆది నుండి అంతం వరకు స్నేహిత అమృత హస్తం సేవాసమితి బృందం ప్రాణాలను సైతం ఫణం గా పెట్టి చేసిన సేవలను ప్రజా సంకల్ప వేదిక గుర్తించి ఈ రాష్ట్ర స్థాయి అవార్డు అందజేస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా ప్రజా సంకల్ప వేదిక జాతీయ అధ్యక్షులు మరియు ఆంధ్రప్రదేశ్ హైకోర్ట్ న్యాయవాది మదిరే రంగసాయి రెడ్డి, ప్రజా సంకల్ప వేదిక రాష్ట్ర మహిళ, శిశు సంక్షేమ కో ఆర్డినేటర్ విజయ, ఇజ్రాయెల్ల చేతులమీదుగా స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు మొమ్మెల రాజుకి రాష్ట్ర స్థాయి సేవా రత్న అవార్డుతో ప్రశంసా పత్రం మరియు మెమెంటో అందజేసి దుశ్యాలువాతో ఘనంగా సన్మానించి, ఉచిత విద్య ఉపాధ్యాయ బృందంని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమం లో ఉచిత విద్య ఉపాధ్యాయ బృందం డాక్టర్ శేష మహేశ్వరమ్మ, శ్రీదేవి, డాక్టర్ రాజమోహన్ రెడ్డి, వెంకటనారాయణ,అమర్ నాథ్ రెడ్డి, శ్యామ్ కుమార్ రెడ్డి, రామక్రిష్ణ రెడ్డి, శివ గంగాధర్ రెడ్డి,సేవాసమితి బృందం శ్రీ రాజా కళా నిలయం డాన్స్ మాస్టర్ రాజా,ల్యాబ్ టెక్నీషియన్ సురేష్, లింగాల మండల కో ఆర్డినేటర్ మస్తాన్ బాషా, బండారు రాజా, రాజు తదితరులు పాల్గొన్నారు.

అచలానంద ఆశ్రమంలో మహిళలతో కుంకుమార్చన

విశాలాంధ్ర-బ్రహ్మంగారిమఠం: మండల పరిధిలోని తోట్లపల్లెలో వెలిసిన శ్రీ అచ్చలనంద ఆశ్రమంలోని ఆశ్రమం మఠాధిపతులు శ్రీ విరజానంద స్వాముల వారి ఆధ్వర్యంలోశ్రీ గోవిందమాంబ ప్రసాదశాలలో సేవకుగాను ప్రస్తుతం 300 మంది మహిళలు కలిసి గోవింద మామకు ప్రత్యేక పూజలు కార్యక్రమం చేపట్టి అనంతరం కుంకుమార్చనలు ప్రత్యేక పూజలు చేపట్టారు మహిళలు నమోదు చేసుకున్నారు. ప్రతిరోజు ఏదెని మిది మంది మహిళలు హాజరై సేవచేస్తున్నారు. ఇంకా ఎవరైనా ఆసక్తి గల వాళ్లు పాల్గొనదలచినచో ఇదే నంబరుకు ఫోన్ చేసి మీ పేరు, గ్రామం నమోదు చేసుకోగలరు. వారికి డ్రస్సు చీర, జాకెట్టు, బ్యాడ్జి ఉచితముగా అన్నీ కూడా ఉన్నట్లు ఆశ్రమ నిర్వాహకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహిళలు పాల్గొన్నారు.

దళితులపై దాడులను అరికట్టాలి

- అంబేద్కర్ విగ్రహం వద్ద నల్ల బ్యాడ్జీలతో నిరసన - నియోజకవర్గ జేపిసి నేత ఆలివర్

విశాలాంధ్ర-బ్రహ్మంగారిమఠం: రాష్ట్రంలో ఎన్ని చట్టాలు తెచ్చిన దళితులు పట్ల దాడులు అరికట్టలేక పోతున్నారని జెపిసి నియోజకవర్గ అధ్యక్షులు మూర తోటి ఆలివర్ పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద దళిత సంఘ నాయకులతో కలిసి నల్ల బ్యాడ్జీలతో నిరసనను తెలియజేశారు. ఈ సందర్భంగా జెపిసి నేతఅలీవర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని చట్టాలు తెచ్చిన అక్కడక్కడ దళితుల పట్ల దాడులు జరుగుతున్నాయని వాటి నార్కట్టే విధంగా ప్రభుత్వం చొరవ చూపించడం లేదని ఎక్కడ చూసినా దళితుల భూములు ఆక్రమణలు దళితులను హింసించి జరుగుతుందని ఇటీవల రెండు రోజుల క్రితం మైదుకూరులో దళితులపై దాడి, బద్వేల్ లో దళితుల భూములు అగ్రకులాల వారు ఆక్రమణ గురిచేశారని వారికి తగునయం చేయాలని ఆర్డీవోను దృష్టికితీసుకోవడం జరిగిందని ఎక్కడ చూసినా దళితుల పట్ల దాడులు దౌర్జన్యాలు భూకబ్జాలు జరుగుతున్నాయని ప్రభుత్వం వెంటనే అరికట్టే విధంగా చూడాలని ప్రతి దళిత కుటుంబానికి న్యాయం జరిగే విధంగా చూడాలని లేని పక్షంలో జేపీసీ తో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపడతామని, హెచ్చరించారు. అదేవిధంగా గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఈ మండలంలోప్రతి దళిత కుటుంబాలకు ఒకటిన్నర ఎక్కడ చొప్పున కుటుంబానికి భూ పంపిణీ చేశారని కొంతమందికి భూములు ఎక్కడున్నాయో తెలియని పరిస్థితుల్లో ఉండాలని కొంతమంది భూములు దళితుల ఆక్రమణలకు అగ్రకులాల వారు ఆక్రమించారని వారి దళిత కుటుంబాలకు న్యాయం జరిగే విధంగా అధికారులు చూడాలని ప్రతి కుటుంబానికి ఒకటిన్నర ఎకరా చొప్పున భూమిని అధికారులు చూపించాలని లేనిపక్షంలో రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లి దళిత సమస్యలను పరిష్కరించే విధంగా చూస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జేపీసీ. ప్రధాన కార్యదర్శి, నాగిపోగు, చెన్నయ్యదళిత సంఘం నాయకులు నాయకులతో కలిసి పెద్ద ఎత్తున అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసనను తెలియజేశారు. అనంతరం స్థానిక పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేసేందుకు ఎస్సై అందుబాటులో లేకపోవడంతో వినతిపత్రాన్ని అందజేయలేక పోయారు. ఈకార్యక్రమంలో చలపతి, యస్ ఆర్ కృష్ణ సుభాన్, ఓబయ్య ప్రసాద్ పుల్లయ్య, యువజన నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆస్తులను ప్రజాధనాన్ని పాలకులు పంచుకోటమే పి-4

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: ప్రభుత్వ ఆస్తులను ప్రజాధనాన్ని పాలకులు పంచుకోటమే పి ఫోర్ విధానం అంటున్న వైఎస్ఆర్సిపి డాక్టర్ విభాగం జిల్లా అధ్యక్షులు డాక్టర్ నాగార్జున రెడ్డి అన్నారు. ఆదివారం ఈ సందర్భంగా కడప నగరం వైఎస్ఆర్సిపి జిల్లా కార్యాలయంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ గత వైఎస్ఆర్ ప్రభుత్వంలో తండ్రి బాటలో తనయుడు జగన్మోహన్ రెడ్డి వైద్యం, విద్యను ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని మెడికల్ కళాశాలలో నిర్మించడం జరిగిందన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం పేద వర్గాల కు వైద్య విద్యను దూరం చేసే విధానాలను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. మీ హయాంలో ఒక్కొ మెడికల్ కళాశాల తీసుకు వచ్చావా? అని ప్రశ్నించారు. దివంగత సీఎం వైఎస్సార్ పేద వర్గాలు అనారోగ్యంతో బాధపడకూడదని భావించి ఆరోగ్యశ్రీ అమలు చేసి కొన్ని లక్షల కుటుంబాల్లో వెలుగులు నింపారన్నారు. వైయస్సార్ తనయుడు, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మరో అడుగు ముందుకు వేస్తూ పేద వర్గాలు వైద్య విద్యను అభ్యసించాలని భావిస్తూ 17 మెడికల్ కాలేజీలు ర్పాటుకు సంకల్పించి తగిన చర్యలు చేపట్టారన్నారు. సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజల ముంగింటకే సంక్షేమ పథకాలు అమలు చేశారన్నారు. వైఎస్ జగన్ హయాంలో రెండు సంవత్సరాలు కరోనా కష్టకాలంలో సైతం సంక్షేమానికి అడ్డుకట్ట పడలేదన్నారు. 8450 కోట్లతో చేపట్టిన 17 మెడికల్ కళాశాలల్లో ఇప్పటికే ఐదు మెడికల్ కాలేజీలు పూర్తయ్యాయన్నారు. అయితే ప్రస్తుత ముఖ్యమంత్రి ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తూ చరిత్ర హీనుడిగా నిలిచిపోయారన్నారు. ఎంసీఐ పులివెందులకు 50 మెడికల్ సీట్లను కేటాయిస్తే అడ్డుకున్నది నువ్వు కాదా? అని ప్రశ్నించారు. ఉద్యమాల నుంచి పుట్టిన వైసీపీ ప్రజా వ్యతిరేక విధానాలపై నిరంతరం పోరాటాలు కొనసాగిస్తుందని వారు తెలిపారు. ఈ సమావేశంలో వైసీపీ యూత్ నగర అధ్యక్షులు గుంటి నాగేంద్ర, వైసీపీ విద్యార్థి, యువజన, వైద్య విభాగం సాయి దత్త, శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహనతోనే హక్కుల సాధన సాధ్యం

విశాలాంధ్ర-రాయచోటి రూరల్: రాజ్యాంగం పైన చట్టాల పైన అవగాహన ఉన్నప్పుడే అణగారిన వర్గాలు ఎవరైనా వారి హక్కులను సాధించుకోగలరని భారత న్యాయవాదుల సంఘం కడప అన్నమయ్య జిల్లాల వర్కింగ్ ప్రెసిడెంట్ టి ఈశ్వర్ అన్నారు. ఏపీ వడ్డెర విద్యావంతుల వేదిక కార్యకర్తలకు చట్టాల పైన, వారి హక్కుల పైన అవగాహన కలిగించడానికి న్యాయవాది టి. ఈశ్వర్ ను ముఖ్య అతిథిగా ప్రతినిధుల సమావేశానికి ఆహ్వానించారు. ఆదివారం ఉదయం 11 గంటలకు ఏపీ వడ్డెర విద్యావంతుల వేదిక మదనపల్లి రోడ్డు లోని ఒక ప్రైవేటు పాఠశాలలో ప్రతినిధుల సమావేశ ఏర్పాటు చేశారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి న్యాయవాది టి.ఈశ్వర్ మాట్లాడుతూ బండరాళ్లను పిండి చేసి ఈ సమాజానికి కావలసిన నివాసాలను, అన్ని రకాల నిర్మాణాలను నిర్మించే వడ్డెరలు అన్ని రంగాలలో వెనకబడిపోయారని వారి హక్కులను తెలుసుకొని అభివృద్ధిలోనికి రావాలంటే రాజ్యాంగం కల్పించిన హక్కుల పైన చట్టాల పైన పూర్తి అవగాహన కలిగి ఉండాలని అప్పుడే హక్కుల సాధన సాధ్యమవుతుందని ఆయన అన్నారు. కడప అన్నమయ్య జిల్లాల చైతన్య విద్యాసంస్థల ఏజీఎం దేరంగుల రమణయ్య మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో వడ్డెరలు సుమారు 50 లక్షల వరకు ఉండగా 175 మంది ఎమ్మెల్యేలలో ఒక్క వడ్డెర కూడా లేకపోవడం బాధించే విషయం అన్నారు. పేమ్మాడపల్లి సర్పంచ్ పల్లపు వాసు మాట్లాడుతూ వడ్డెరలకు రాజకీయ ప్రాధాన్యత కల్పించినప్పుడే అభివృద్ధిలోకి వస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ వడ్డెర విద్యావంతుల వేదిక రాష్ట్ర కన్వీనర్ చంద్రశేఖర్, జీవానందం, జిల్లా కార్యదర్శి మారుతి శంకర్ న్యాయవాదులు డి నాగ ముని, నాగార్జున, బిజెపి పార్టీ శివప్రసాద్ వీరభద్ర స్వామి దేవాలయ కమిటీ సభ్యులు కోటకొండ రవిశంకర్, వేదిక ఉపాధ్యక్షులు చల్లా రెడ్డయ్య బివి రమణ, రామకృష్ణ, చిన్నప్ప, రాంప్రసాద్, రామచంద్రయ్య, ఆంజనేయులు, నాలుగు మండలాల కార్యకర్తలు ఘోర వాండ్లపల్లి వాసులు పాల్గొన్నారు.